ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
ఆదివారం 19, మే 2024 16 పేజీలు



# ఎమ్మెల్సీ ఎన్నిక నిర్వహణకు సన్నద్ధమవ్వాలి

భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ ప్రియాంక అలా

16వ పేజీలో...

## ఎమ్మెల్సీ ఓటర్ జాబితా

# విడుదల

### ప్రారంభమైన పోల్ చిట్టీలు పంపిణీ



ఎన్నికల అధికారులు, సిబ్బంది నియామకం
శిక్షణ ఇచ్చేందుకు చర్యలు
ఉపయోగించుకున్న అభ్యర్థుల ప్రచారం

కొత్తగూడెం, ప్రభాతవార్త : ఖమ్మం, నల్లగొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు పూర్తికావిస్తున్నారు. ఈ నెల 27న పోలింగ్ జరగనున్న పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేయటం తదితర పనుల్లో అధికారులు తలమునకలయ్యారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పలు మండలాల్లో ఓటర్ల జాబితాలను తహశీల్దార్‌లు నోటీస్ బోర్డ్‌లపై ఉంచారు. ఓటర్లకు పోల్ చిట్టీల పంపిణీ ప్రారంభించారు. ఇంటింటికి వెళ్లి ఓటు హక్కు కలిగిన పట్టభద్రులకు పోల్ చిట్టిలను అందజేస్తున్నారు. ఓటర్లు తక్కువ సంఖ్యలో ఉండటంతో ఒకటి రెండు రోజుల్లో పోల్ చిట్టీల పంపిణీ పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

2 లో..



గ్రూప్-I ప్రిలిమనరీ పరీక్షకు అన్ని ఏర్పాట్లు

# పూర్తి చేయాలి

కలెక్టర్లకు పబ్లిక్ సర్వీసు కమిషన్ చైర్మన్ మహేందర్‌రెడ్డి ఆదేశాలు



2 లో..

ఖమ్మం విద్యావిభాగం, మే 18, ప్రభాతవార్త: గ్రూప్-1 ప్రిలిమనరీ పరీక్ష నిర్వహణకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమీషన్ చైర్మన్ ఎం.మహేందర్‌రెడ్డి జిల్లా కలెక్టర్లకు, పోలీస్ సూపరింటెండెంట్లకు సూచించారు. శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, పోలీస్ సూపరింటెండెండ్లతో వచ్చే జూన్ 9వ తేదిన నిర్వహించబడే టిజిపిఎస్సి గ్రూప్-1 ప్రిలిమనరీ పరీక్షకు చేపడుతున్న ఏర్పాట్లను సమీక్షించారు.



# దారుణం

### ఆస్తి కోసం పైశాచికంగా తల్లీ, కుమార్తెలను హత్య చేసిన మానవ మృగం
### గోపాలపేటలో విషాదం

తల్లాడ, మే 18, ప్రభాతవార్త
ఎకరం భూమి కోసం కన్న తల్లిని, ఇద్దరు ముక్కు పచ్చలారని కుమార్తెలను పైశాచికంగా హత్య చేసి మానవ మృగం పరారైన సంఘటన ఖమ్మం జిల్లా తల్లాడ మండల పరిధిలోని గోపాలపేటలో శనివారం తెల్లవారుజామున జరిగింది. పిట్టల వెంకన్న అనే వ్యక్తికి దుర్గతో వివాహం కాగా, వారికి నీరజ (10), ఝాన్సీ (6) కుమార్తెలున్నారు. రెండు సంవత్సరాల క్రితం వారికి డబుల్ బెడ్రూం ఇల్లు కూడా మంజూరైంది. అంత వరకు సజావుగా సాగిన వారి జీవితంలో వెంకన్న కసాయిగా మారి దుర్గను హత్య చేసినట్లు ప్రచారం జరగటంతో పాటు

2 లో..



# ఎమ్మెల్సీ ఓటర్ల జాబితా విడుదల

మొదటి పేజీ తరువాయి

అధికారులు ఎప్పటికప్పుడు కేంద్రాలను పర్యవేక్షిస్తూ తగిన సౌకర్యాలు కల్పించాలని సూచిస్తున్నారు. ఎన్నికల సిబ్బందికి, ఓటర్లకు ఇబ్బంది కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. బ్యాలెట్ బాక్స్‌లను సిద్ధం చేస్తున్నారు. పోలింగ్ రోజున ఓటర్లకు ఇబ్బంది కలగకుండా పోల్ చిట్టిలలో పూర్తి సమాచారాన్ని ఉంచుతున్నారు. ఓటరు పేరు, సీరియల్ నెంబర్, అడ్రస్సు, పోలింగ్ కేంద్రం చిరునామా, పోలింగ్ తేదీ తదితర వివరాలను పోల్ చిట్టిలలో పేర్కొన్నారు. దీంతో ఓటర్లకు పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటు వేయడం తేలిక అవుతుంది. ఇది ఇలా ఉండగా ఎన్నికల అధికారులు, సిబ్బందిని నియమించారు. పోలింగ్ అధికారులు, సెక్టోరియల్ అధికారులు, అదేవిధంగా మండల స్థాయిలో ఎస్ఎస్‌టి, విఎస్‌టి అధికారులను కూడా నియమించారు. అధికారులు, సిబ్బందిని నియమించడంతో శిక్షణ ఇచ్చేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. రెండు రోజుల్లో శిక్షణా కార్యక్రమాన్ని పూర్తిగా వించి సిబ్బందిని ఎన్నికలకు సిద్ధం చేయనున్నారు. ఇది ఇలా ఉండగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన వారంతా ఓటర్లుగా తమ పేర్లను నమోదు చేయించుకోలేదు. దీంతో ఓటర్ల సంఖ్య తగ్గింది. ఓటర్ల నమోదుకు ఎన్నికల సంఘం అవకాశం కల్పించి నప్పటికీ నిర్ణయించిన గడువులోపు అర్హులు దరఖాస్తులు చేసుకోలేదు. దీంతో అర్హత ఉండి కూడా ఓటర్లుగా నమోదు కాలేకపోయారు. శాషనసభ పార్ల మెంట్ ఎన్నికల సందర్భంగా ఓటు హక్కును పొందేందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు విస్తృతంగా ప్రచారం చేసి ప్రజలను చైతన్యపరిచారు. దీంతో 18 సంవత్సరాలు నిండిన వారంతా ఓటు హక్కును పొందారు. ఎమ్మెల్సీ ఎన్నికల విషయానికి వచ్చేసరికి పూర్తిస్థాయిలో ప్రచారం జరగలేదు. పని ఒత్తిళ్ల కారణంగా పలువురు గ్రాడ్యుయేట్స్ ఓటు హక్కు పొందేందుకు దరఖాస్తులు చేసుకోలేదు. అంతేకాకుండా వారిని అంతగా చైతన్య పరచలేదు. దీంతో ఉమ్మడి జిల్లాలో ఎమ్మెల్సీ ఓటర్ల సంఖ్య తగ్గింది. ఇది ఇలా ఉండగా వివిధ పార్టీల అభ్యర్థులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. వారం రోజులు మాత్రమే సమయం ఉండడంతో సన్నాహక సమావేశాల నిర్వహణతో పాటు ఓటర్లను కలిసి ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థులు కోరుతున్నారు. మొబైల్స్ ద్వారా కూడా కాల్ చేసి చెప్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డి ప్రచార పర్వంలో మునిగి తేలుతున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా పర్యటిస్తూ ఓటర్లను కలుస్తున్నారు. ప్రధాన రాజకీయ పక్షాలు ఎమ్మెల్సీ ఉప ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రచారంలో దూసుకుపోతున్నారు. కాగా ఈ నెల 27న జరిగే ఎమ్మెల్సీ పోలింగ్ సందర్భంగా ఓటర్లకు ఎడమచేతి చూపుడు వేలుకు బదులుగా మధ్య వేలుకి ఇండే లేబుల్ ఇంకు సిరా గుర్తును పెట్టాలని అధికారులు తెలిపారు. ఈ నెల 13న లోక్‌సభ పోలింగ్ జరిగినందున ఓటర్లకు ఎడమ చేతి చూపుడు వేలుపై ఇదివరకే ఇన్ డిలేబుల్ సిరా పెట్టటం జరిగిందని తెలిపారు. ఎమ్మెల్సీ పోలింగ్ సందర్భంగా పట్టభద్రులు ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు వచ్చినప్పుడు అధికారులు సిరా పెట్టిన విషయాన్ని గుర్తించాలన్నారు. ఎన్నికల ప్రవర్తన వియమావళి 49కె ప్రకారం వేలు వియమం మిస్ అయితే 1961 వర్తింపచేయడం జరుగుతుందన్నారు. ప్రిసైడింగ్, పోలింగ్ అధికారులు ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ రోజున ఓటర్ల ఎడమ చూపుడు వేలును పరిశీలించి సిరా పెట్టాలని అధికారులు సూచించారు.

# గ్రూప్-I ప్రిలిమనరీ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా పరీక్ష నిర్వహణకు అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి జిల్లాకు పరీక్షల నిర్వహణకు ఒక రీజనల్ కో ఆర్డినేటర్‌ను నియమించడం జరిగిందని, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు, రీజనల్ కో ఆర్డినేటరులు జాయింట్ కస్టోడియన్‌గా ఉంటారని వీరికి పోలీస్ నోడల్ అధికారి సహకరిస్తారని ఆయన అన్నారు. ప్రతి సెంటర్‌కు ఒక డిపార్టుమెంట్ అధికారిని నియమించాలని, తహాశీల్దార్ స్థాయి అధికారిని ఫ్లయింగ్ స్కాడ్‌గా ప్రతి వంద మంది అభ్యర్థులకు ఒక ఐడెంటిఫికేషన్ అధికారిని నియమించాలని ఇన్విజిలేటర్ల నియామకం పూర్తి చేయాలని ఆయన తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేయాలని, పరీక్ష రోజున విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకోవాలని, ఎమర్జెన్సీ మందుల ఏర్పాట్లతో వైద్య శిభిరాలు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో సిసి కెమెరాల ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రాల్లో నిబంధనల మేరకు బందోబస్తు ఏర్పాట్లు ఉండాలని పరీక్ష రోజు 144సెక్షన్ పకడ్బందీగా అమలు చేయాలని, అన్ని జిరాక్స్‌షాపులు బంద్ చేసి ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

పరీక్ష అనంతరం స్ట్రాంగ్‌రూమ్‌కు రవాణా ఏర్పాట్లు పక్కాగా నిర్వహించాలని, వాహనాల కండిషన్ పూర్తి సామర్థ్యంతో ఉండేలా చూడాలని, ట్రాఫిక్ పైలట్ ఏర్పాటుతో రవాణా సాఫీగా అయ్యేలా పోలీస్ శాఖ పర్యవేక్షించాలని అయన తెలిపారు. దివ్యాంగుల అభ్యర్దుల కోసం గ్రౌండ్ ఫ్లోర్‌లోనే పరీక్షా కేంద్రం ఉండేలా ఏర్పాట్లు చేయాలని వారు తెలిపారు. చుట్టు ప్రక్కల ప్రాంతాల నుండి వచ్చే అభ్యర్దుల కోసం ఆర్‌టిసి బస్సులు నడపాలని, పరీక్షకు రెండు రోజుల ముందే కేంద్రాలు పరిశుభ్రంగా ఉండేలా పారిశుద్ధ్య చర్యలు పూర్తి చేయాలని అన్నారు. విద్యార్దులకు బయోమెట్రిక్ నిర్వహణ ఉంటుందని, సిబ్బందికి బయోమెట్రిక్ తీసుకునే విధానంపై శిక్షణ ఇవ్వాలని సూచించారు. రీజినల్ కోఆర్డినేటర్లకు, సెంటర్ అబ్జర్వర్లకు, డిపార్టుమెంట్ ఆఫీసర్లకు, పోలీస్ నోడల్ అధికారులకు ఈనెల 22వ తేదిన హైద్రాబాద్ కూకట్‌పల్లి జెఎన్టీయూ కాంప్లెక్స్‌లోని యుజిసి ఆడిటోరియంలో బయోమెట్రిక్ విధానంపై శిక్షణ అందిస్తామని ఆయన తెలిపారు. జూన్ 9వ తేదిన ఉదయం 10.30గంటల నుండి మధ్యాహ్నం 1.00గంట వరకు పరీక్ష నిర్వహించబడుతుందని పరీక్షకు హాజరయ్యే అభ్యర్దులను బయోమెట్రిక్ హాజరు దృష్ట్యా ఉదయం 9.00గంటల నుండే కేంద్రాలలోనికి అనుమతించడం జరుగుతుందని 10.00 గంటలకు గేట్లు మూసివేయాలని, ఒక నిమిషం ఆలస్యమైనా అనుమతించడం కుదరదని ఆయన అన్నారు. అభ్యర్దులు తమ వెంట హాల్ టిక్కెట్‌తో పాటు ఫొటో ఐడెంటిటీ కార్డు తీసుకురావాలని చైర్మన్ అన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ విపి.గౌతమ్ మాట్లాడుతూ జిల్లాలో 18600మంది అభ్యర్దుల కోసం 52 పరీక్షా కేంద్రాలను సిద్దం చేశామని, సిసి కెమెరాల ఏర్పాటుతో పాటు పరీక్ష సజావుగా నిర్వహించేందుకు లైజన్ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్‌లను ఏర్పాటు చేశామని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో అభ్యర్దులకు అవసరమైన మౌళిక వసతులు కల్పించినట్లు బయోమెట్రిక్ యంత్రాలు 1రోజు ముందు జిల్లాకు వస్తే పరీక్షించి ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరీక్షలు నిర్వహించేందుకు సిద్దంగా ఉన్నామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు బి.సత్యప్రసాద్, డి.మధుసూదన్ నాయక్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డా.బి.మాలతి, జిల్లా రవాణాశాఖ అధికారిణి అఫ్రిన్ సిద్దిఖి, జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ, విజయ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డా.జి.జాన్ బాబు, ఎస్బిఐటి ప్రిన్సిపల్ డి.రాజకుమార్, ట్రాన్స్‌కో డిఇ.బాబురావు, ఆర్టిసి డిపో మేనేజర్ శ్రీనివాస్, కలెక్టరేట్ ఎఓ.అరుణ, సహాయ కోశాధికారి, అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలి

### - అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

**ఖమ్మం, మే18, ప్రభాతవార్త:**



శాసనమండలి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ అన్నారు. శనివారం నూతన కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో పీవో, ఏపీవోలకు శిక్షణ ఇచ్చే, అసెంబ్లీ సెగ్మెంట్ల మాస్టర్ శిక్షకులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఎన్నికల విధులు అత్యంత జాగ్రత్తలతో జీరో ఎర్రర్‌తో పూర్తి చేయాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు బ్యాలెట్ పేపర్ ద్వారా చేపడతారని ఆయన తెలిపారు. ఆసెంబ్లీ సెగ్మెంట్ల మాస్టర్ శిక్షకులు అవగాహన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని పీవో, ఏపీవోలకు ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌పై అవగాహన కల్పించాలన్నారు. జంబో బాక్స్, గోద్రెజ్ లార్జ్ బాక్స్‌లు సీలింగ్ విధానం గురించి పోలింగ్ సిబ్బందికి అవగాహన కల్పిం చాలన్నారు. పీవో, ఏపీవోలు పోలింగ్ సంబంధిత ఫారాలు ఏ విధంగా పూరించాలో వారికి స్పష్టత వచ్చేలా శిక్షణ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులు, ఆసెంబ్లీ స్థాయి మాస్టర్ శిక్షకులకు పవర్ పా యింట్ ప్రజంటేషన్ ద్వారా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియలో పోలింగ్ అధికారులు విధులు, బాధ్యతలపై అవగాహన కల్పించారు. ఈ కార్య క్రమంలో జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులు కె.శ్రీరామ్, మదన్‌గోపాల్, పాల్గొన్నారు.

## పాఠశాలల పున: ప్రారంభం లోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

### - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సత్యప్రసాద్

**ఖమ్మం, మే18, ప్రభాతవార్త:**

అమ్మ ఆదర్శ పాఠశాలల క్రింద పాఠశాలల్లో అభివృద్ధి పనుల్లో వేగం పెంచి, పాఠశాలల పున: ప్రారంభం లోగా పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్ తెలిపారు. శనివారం నూతన కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో విద్యాశాఖ, ఇంజనీరింగ్ శాఖల అధికారులతో అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పురోగతిపై అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం క్రింద 753 పాఠశాలలు రూ.2138.623లక్షల వ్యయ అంచనాలతో చేపట్టినట్లు తెలిపారు. పనుల పూర్తికిగాను రూ.518.5లక్షలు అడ్వాన్స్‌గా చెల్లించామన్నారు. ఇట్టి పాఠశాలల్లో 651 పాఠశాలల్లో పనులు గ్రౌండింగ్ చేసి, ఇప్పటికి 226 పాఠశాలల్లో పనులు పూర్తి చేశామన్నారు. 425 పాఠశాలల్లో పనులు పురోగతిలో ఉండగా 102 పాఠశాలల్లో పనులు ఇంకనూ ప్రారంభించలేదని ఆయన అన్నారు. పురోగతిలో ఉన్న పాఠశాలల్లో పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా, ఇంకనూ పనులు ప్రారంభించని పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించి పనులు వెంటనే గ్రౌండింగ్ చేయాలన్నారు. పాఠశాలలు పున: ప్రారంభం నాటికి పనులు పూర్తయ్యేలా అధికారులు రోజూవారి పనుల పురోగతిపై పర్యవేక్షణ చేయాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో జెడ్పిసిఈవో పి.వినోద్, పిఆర్ఎస్ఇ చంద్రమౌళిశ్వరరావు, జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ, పిఆర్ ఇఇలు వెంకటరెడ్డి, కెవికె శ్రీనివాస్, ఇఇ టిడబ్ల్యుఐడిసి నాగేశం, మండల విద్యాశాఖ అధికారులు ఇంజనీరింగ్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దారుణం

(మొదటి పేజీ తరువాయి..)

ఇద్దరు చిన్న పిల్లలు ఉండటంతో పెద్ద మనుషులు, బంధువులు కలిసి దుర్మార్గుడి పేరున ఉన్న ఎకరం భూమి, ఇళ్ళ స్థలాన్ని పిల్లల పేరు మీద నమోదు చేయించి, వారిని నాయనమ్మ పిచ్చమ్మ వద్ద ఉంచారు. పిచ్చమ్మ కూడా 60 సంవత్సరాల వయసులో అన్ని తానై మనుమరాళ్ళను అల్లారుముద్దుగా పెంచుకుంటుంది. నీరజ ఇటీవల గురుకులాల్లో సీటు రావడంతో నాయనమ్మే మండుటెండలో పెనుబల్లి మండలం, కుప్పెనకుంట్ల గురుకులంలో చేర్పించింది. గత ఏడాది క్రితం పిట్టల వెంకన్న ఓ మహిళను వివాహం చేసుకున్నాడు. ఇటీవల ఇంటి కాగితాలు ఇస్తే



ఋణం తీసుకుంటానని తల్లిపై ఒత్తిడి తీసుకురాగా, కొందరు గ్రామస్థులు వెంకన్నను కాగితాలు ఎలా ఇస్తారని హెచ్చరించి, పంపించారు. వెంకన్న ఖమ్మంలో ఉంటూ పది పదిహేను రోజులకోసారి తల్లివద్దకు వచ్చి కాగితాలు ఇస్తావా, లేదంటే చంపుతానని బెదిరించడం లాంటివి చేయడంతో ఈ విషయం తల్లి గ్రామస్తులకు చెప్పగా, కాగితాలు ఇస్తే పిల్లలు అనాధలవుతారని, మీకు పాస్‌పుస్తకం, ఇంటికి సంబంధించిన కాగితాలు ఇవ్వమని కలాకండిగా చెప్పడంతో తనకు కాగితాలు రాకుండా అడ్డుగా ఉన్న కుమార్తెలను, తల్లిని చంపితే తనకు ఎదురుండదని పథకం ప్రకారం శనివారం తెల్లవారుజామున వచ్చి ఈ దారుణానికి ఒడిగట్టినట్లు తెలిసింది.

### తండోపతండాలుగా తరలివచ్చిన గ్రామస్థులు...

ఆస్తి కోసం తండ్రి కసాయిగా మారి ముగ్గురిని హత్య చేశారని తెలిసిన వార్త దావనంలా వ్యాపించడంతో అన్నారుగూడెం, గోపాలపేటకు చెందిన వందలాది మంది గోపాలపేట చేరుకున్నారు. నిద్రలోనే వారి జీవితాలు తెల్లారడంతో చూసిన గ్రామస్థులు కంట తడి పెట్టారు. ఇంత దుర్మార్గంగా వ్యవహరించిన వెంకన్నను ఉరి తీయాలని ప్రజలు శాపనార్థాలు పెట్టారు.

### శరీరంపై గాయాలు.. నోట్లో నురుగు...?

మృతిచెందిన ముగ్గురి శరీరాలపై గాయాలతో పాటు నోట్లో నురుగు రావడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అన్నంలో ఏమైనా పురుగు మందు కలిపారా అనే సందేహాలు కూడా వ్యక్తమవుతున్నాయి.. పథకం ప్రకారమే ఈ దారుణానికి ఒడిగట్టి ఉండవచ్చని గ్రామస్థులు భావిస్తున్నారు. పోలీస్‌లు మాత్రం అన్ని కోణాల్లో విచారణ పూర్తయ్యాకే వివరాలు వెల్లడిస్తామని, ప్రస్తుతం వెంకన్న పరారీలో ఉన్నాడని వెల్లడించారు.

### ఏసిపి ఎంఏ రెహమాన్ ఏమన్నారంటే....

గోపాలపేటలో జరిగిన సంఘటనపై వైరా ఏసిపి ఎంఏ రెహమాన్ మాట్లాడుతూ కేసును అన్ని కోణాల్లో చేదించడానికి విచారణ చేపట్టామని, విచారణలో నిందితుడిగా తేలిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. గతంలో జరిగిన సంఘటనపై కూడా విచారణ చేపడతామని, ప్రజలు శాంతియుతంగా ఉండాలని నిందితులను మాత్రం కఠినంగా శిక్షస్తామని భరోసా ఇచ్చారు. ఏసిపి వెంట వైరా సీఐ సాగర్‌తో పాటు ఎస్సై, సిబ్బంది పాల్గొన్నారు.

# పొట్టకూటి ప్రయాణం ప్రాణం తీసింది

### ప్రమాదవశాత్తు బస్సు నుండి జారిపడి మహిళ దుర్మరణం

*రెక్కాడితే కాని డొక్కాడని పేద కుటుంబానికి అన్ని తానై కుటుంబ పోషణ కోసం 30 కిలోమీటర్ల ప్రయాణం చేసి ప్రైవేటు ఉద్యోగం చేస్తూ జీవనం కొనసాగిసూనత అనుకోని విధంగా బస్సు నుండి జారిపడి ప్రాణాలు కోల్పోవడంతో మృతురాలి ఇద్దరు చిన్నారి కూతుళ్ళ రోదన ఆకాశన్నంటింది.*

*కొణిజర్ల, మే18,ప్రభాతవార్త:*

ప్రమాదవశాత్తు ఆర్టిసి బస్సు నుండి జారిపడి పిడియాల అనూష అనే మహిళ మృతి చెందిన ఘటన మండల పరిధిలోని కొణిజర్ల ఎంపిడివో కార్యాలయం దగ్గర శనివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని పెద్దమునగాల గ్రామానికి చెందిన పిడియాల అనూష(33) ఖమ్మం డీమార్ట్ నందు పనిచేయుటకు రోజులాగే శనివారం కూడా ఇంటి నుండి బయల్దేరి ఖమ్మం వెళుతూ మార్గమధ్యలో కొణిజర్లలో టిఎస్ ఆర్టిసి బస్సు వెక్కి ఫుట్‌బోర్ట్‌పై నిలబడి అలా రెండు నిముషాలు బస్సు ముందుకు వెళ్లే సరికి ప్రమాదవశాత్తు బస్సు నుండి జారిపడి అదే బస్సు వెనుక చక్రాల క్రింద పడి అక్కడిక్కడే మృతి చెందాయి. మృతురాలికి భర్త, ఇద్దరు కూతుళ్ళు ఉన్నారు. కుటుంబ బాధ్యతలు నెరవేర్చుకొనుట కోసం పొట్ట చేత పట్టుకొని ప్రతిరోజు 30 కిలోమీటర్లు ప్రయాణం చేస్తూ కుటుంబాన్ని వెల్లదీస్తూ





వస్తున్న క్రమంలో అనుకోని రీతిలో ప్రమాదం జరిగి తిరిగిరాని లోకాలకు వెళ్లిన ఘటన చనిపోయిన తన తల్లిని చూసి ముక్కుపచ్చలారని చిన్నారి కూతుళ్ళు బోరున విలపిస్తున్న తీరును చూసిన ప్రజలు కూడా కంటతడి పెట్టారు. కనీసం రెక్కాడితే కాని డొక్కాడని ఆ కుటుంబ దీన పరిస్థితి ఉండగా ప్రభుత్వం, ఆర్టిసి సంస్థ తగిన విధంగా ఆదుకొని పేద కుటుంబాన్ని ఆదుకోవాలని పలువురు నాయకులు, ప్రజలు కోరుతున్నారు.

# ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలి

### -ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

*బయ్యారం,మే18,ప్రభాతవార్త*

ఈ నెల 27న జరిగే ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో వరంగల్, నల్గొండ, ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను భారీ మోజార్టీతో గెలిపించాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పిలుపునిచ్చారు. శనివారం ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలో సొసైటి అధ్యక్షుడు మూల మధుకర్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన




మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి బయ్యారం మండలం నుండి భారీ మెజార్టీ అందించాలని గ్రాడ్యుయేట్‌లను కోరారు. నిరుద్యోగ యువతి యువకులు పట్టభద్రుల ఓటుహక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆగిరెడ్డి ముసలయ్య, ప్రవీణ్‌నాయక్, నాయిని శ్రీనివాస్, వేల్పుల శ్రీనివాస్, వెంకటపతి, గ్రాడ్యుయేట్ ఓటర్లు పాల్గొన్నారు.

### ప్లాంటేషన్ ధ్వంసంచేసిన వ్యక్తులపై కేసు నమోదు

*కారేపలి, మే 18, ప్రభాతవార్త :*

అటవీ భూముల్లోకి ప్రవేశించి ప్లాంటేషన్ ధ్వంసం చేసిన వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు కారేపల్లి ఫారెస్ట్ రేంజర్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కారేపల్లి ఫారెస్ట్ రేంజ్ తాళ్ల గూడెం సెక్షన్ ఊట్కూరు నార్త్ బీట్ లోని ఆరవ కంపార్ట్మెంట్లో వేసిన ప్లాంటేషన్ సింగరేణి మండల పరిధిలోని ఎర్రబోడు గ్రామానికి చెందిన 20 మంది గుంపుగా వెళ్లి ధ్వంసం చేశారని, ఇది అటవీ చట్టం ప్రకారం నేరం కావడంతో కేసు నమోదు చేశామన్నారు. వీరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కారేపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్టు పేర్కొన్నారు.

### పాఠశాలల మరమ్మతులు పూర్తి చేయాలి

*బచ్చన్నపేట, మే 18 ప్రభాతవార్త :*

మండలంలోని ఆయా గ్రామాలలో చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీవో రఘురామకృష్ణ ఆదేశించారు. శనివారం మండలంలోని చిన్నరామన్‌చర్ల పాఠశాలలను ఆయన సందర్శించి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాలలుగా ఎంపికైన గ్రామాల్లో పనులు మరింత వేగవంతం చేయాలన్నారు. నిర్ణీత సమయానికి పనులు పూర్తి అయ్యేలా సంబంధిత ప్రధానోపాధ్యాయులు దగ్గరుండి పనులు పూర్తి చేయించాలన్నారు. ఆయన వెంట నోడల్ అధికారి మూర్తి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కోన రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

### ఎంసెట్ ఫలితాల్లో హార్వెస్ట్ కాలేజీకి ఉత్తమ ర్యాంకులు

**ఖమ్మం విద్యావిభాగం, మే 18, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ప్రకటించిన ఎంసెట్ ఫలితాల్లో తమ విద్యార్థినీ, విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచి మంచి ర్యాంకులు సాధించినట్లు హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల యాజమాన్యం తెలిపింది. 2023-24 విద్యా సంవత్సరానికి గాను తెలంగాణ రాష్ట్రంలో ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ చదువుకొనుటకు నిర్వహించే ప్రవేశ పరీక్ష టిఎస్ఎంసెట్ ఈనెల 7వ తారీఖు నుండి 11వ తారీఖు వరకు నిర్వహించగా శనివారం ఫలితాలు విడుదలయ్యాయి. తమ కళాశాల నుండి ఇంజనీరింగ్ విద్యకుగాను 175 మంది విద్యార్తినీ, విద్యార్థులు పరీక్ష వ్రాయగా కె.ప్రణయ్ సంజన్ 684 ర్యాంకు సాధించి కళాశాల అగ్రస్థానంలో నిలిచారని తెలిపారు.

### ఎంసెట్ ఫలితాల్లో వెలాసిటి ర్యాంకుల విజయకేతనం



**ఖమ్మం విద్యావిభాగం, మే 18, ప్రభాతవార్త:**

శనివారం ప్రకటించిన టిఎస్ ఎంసెట్ ఫలితాల్లో వెలాసిటి జూనియర్ కళాశాలకు చెందిన రెగ్యులర్, షార్ట్ టర్మ్ కోచింగ్ తీసుకున్న విద్యార్థినీ, విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించారు. వీరిలో పి.రమాదేవి 3396, కె.అనుష4679, సిహెచ్.లాస్య4866, వి.వాణి 4857, డి.రాహుల్ 5968, వి.నిఖిలేష్ 6356, ఎస్‌కె.సోహన్ అఫ్రోజ్ 6926, ఎల్. హేమంత్‌సాయి7564, ఆర్.జస్విత్ కుమార్ 8245, వి.రజిని 9456, ఎండి.హసీనా 10,432, ఎస్.లక్ష్మినవ్యశ్రీ 11850, బి.రవి 11986, జి.వెంకటేష్ 12459, ఆర్.సంతోష్ 13246, బి.శ్రీవేణి 13654, ఎ.నిహారిక 14686, కె.నిషిత 15747, జె.జీవని 16878, మొదలైన ఎన్నో ఉత్తమ ర్యాంకులు సాధించారు. 50వేల లోపు ర్యాంకులు సాధించినవారు 53మంది కలరు. ఇంతటి గొప్ప ర్యాంకులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను కళాశాల అకడమిక్ డీన్ మహ్మద్ యాకూబ్, చైర్మన్ శ్రీ శెట్టి లక్ష్మణ్‌రావు, కరస్పాండెంట్ మల్లోలు రవి, ప్రిన్సిపాల్స్ సిహెచ్ వెంకట్, తోటశ్యామ్ అధ్యాపకబృంద అభినందించారు. సహకరించిన విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## నేరాలు-దారుణాలు

### గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ దాడులు

#### -పలువురిపై కేసు నమోదు

*మహబూబాబాద్,మే18,ప్రభాతవార్త*



మండలంలోని ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో గుడుంబా స్థావరాలపై జిల్లా ఉన్నతాదికారుల ఆదేశాల మేరకు విస్తృతంగా తనిఖీలు నిర్వహించినట్లు ఎక్సైజ్ సీఐ చిరంజీవి తెలిపారు. మండలంలోని ఈదులపూసపల్లి, సీత్లాతండా, వేంనూరు, చిన్నలింగ్యాతండాలలో గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ పోలీసులు శనివారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 15లీటర్ల నాటుసారా, 500లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసినట్లు తెలిపారు. 360కిలోల బెల్లం, 15కిలోల పటిక, మూడు ద్విచక్ర వాహనాలు స్వాదీనం చేసుకోవడం జరిగిందన్నారు. నాటుసార కాస్తున్న ధరంసోత్ లక్ష్మణ్, అజ్మీర ప్రవీణ్, అజ్మీర నవీన్, బానోత్ అనిల్‌లపై కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు ఎవరు పాల్పడినా వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. పీడియాక్టు కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ దాడుల్లో ఎస్సై అశోక్‌కుమార్, హెడ్‌కానిస్టేబుల్ మధు, యాదగిరి, శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

### నిజాలు రాస్తే దాడి చేస్తారా

#### -జర్నలిస్టుపై దాడి అమానుషం

#### -బిజెపి జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వరరావు

*మహబూబాబాద్,మే18,ప్రభాతవార్త*



సమాజంలో జరిగే నిజాలు రాస్తే అట్టి విలేఖరులపై దాడులు చేయడం ఏంటని బిజెపి జిల్లాపార్టీ అధ్యక్షుడు యలమంచలి వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఇటీవల దిశ జర్నలిస్టుపై దాడి చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఇసుక మాఫియాను అడ్డుకోవడానికి ప్రయత్నించిన జర్నలిస్టుపై దాడులు చేస్తుంటే అధికార యంత్రాంగం ఏం చేస్తుందని ప్రశ్నించారు. విలేఖరుల హక్కులను హరించడం ఎంతవరకు సమంజసం అన్నారు. విలేఖరులపై జరుగుతున్న దాడులను సభ్యసమాజం, మేధావులు, అధికారులు, నాయకులు ఖండించాలన్నారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై పోలీసులు చర్యలు తీసుకోని విలేఖరి కుటుంబానికి మనోధైర్యాన్ని ఇవ్వాలన్నారు.

### వ్యక్తిగత పరిశుభ్రతతోనే వ్యాదులు దూరం

*మరిపెడ,మే18,ప్రభాతవార్త*

ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించినట్లైతే సీజనల్ వ్యాదుల నుండి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని మరిపెడ పిహెచ్‌సి వైద్యాధికారి రవి అన్నారు. శనివారం మండల కేంద్రం లోని ఆరోగ్యకేంద్రంలో ఆయన మాట్లాడుతూ వర్షా కాలం సమీపిస్తున్నందున ప్రతి ఒక్కరు ఉండే ఇంటితోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.



మురుగునీరు నిలిచినచోట కిరోసిన్‌గాని, ఆయిల్ బాల్స్‌గాని వేయాలన్నారు. కాచి చల్లార్చిన నీటిని మాత్ర మే త్రాగాలన్నారు. భోజనం చేసే ముందు చేతులను సబ్బుతో శుభ్రం చేసుకోవాలన్నారు.




# మనోహరంగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, (ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం మనోహరంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను చిత్రకూట మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహత్యాన్ని భక్తులకు వివరించారు.



కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోక్త్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్య పూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామ చంద్రస్వామి వార్లను చూస్తూ తరించి పోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

దుమ్ముగూడెం (ప్రభాతవార్త:



ఇటీవల అనారోగ్యంతో మరణించిన మండలంలోని లక్ష్మీనగరం గ్రామంలోని ఎండి.హబీబుల్లా బేగ్ కుమారుడు అస్మతుల్లా బేగ్, దుమ్ముగూడెం గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన బైరెడ్డి రాము సతీమణి, పెద్ద నల్లబెల్లి గ్రామానికి చెందిన వత్సవాయి రామ్లాల్ మాతృమూర్తి వార్ధక్యంతో మరణించగా వారివారి కుటుంబాలను శనివారం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ మరణించిన వారి పవిత్ర ఆత్మలకు శాంతి కలగాలని శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో రమేష్ గౌడ్, శివాజీ, లంక అబ్బులు, చిలక వెంకటరమణ రెడ్డి, అయ్యప్ప రెడ్డి, శ్రీధర్, కెల్లా శేఖర్, రాంప్రసాద్, గద్దం బాలాజీ, దేగల రవి, జీరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసులను మోసం చేసే దిశగా చేస్తే సహించేది లేదు

-ఏఎన్‌పీ ఏవీఎస్పి

దుమ్ముగూడెం (ప్రభాతవార్త:



దుమ్ము గూడెం మండలం లోని లక్ష్మీనగరం పరిధిలో శనివారం ఏర్పాటైన అత్య వసర సమావేశంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ డివిజన్ అధ్యక్షుడు సోంది మల్లు దొర మాట్లాడుతూ.. ఒక ఆదివాసీ మహిళ దుమ్ముగూడెం మండలంలో ఫలానా బ్యాంకు వలన కలిగిన ఇబ్బందిని ఆదివాసీ సంఘం నాయకులకు చెప్పడం మూలానా వారు ఖండిస్తూ బ్యాంకు మేనేజర్ను, బ్యాంకు సిబ్బందిపై వాపోయారు. అమాయక కోయ ఆదివాసీ ప్రజలను కొన్ని అనగారిన బీద ప్రజలను ఇబ్బంది పెడుతున్న బ్యాంకు వాళ్లను బ్యాంకు నుండి తొలగించాలని, ఇట్టి పరిస్థితులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని, త్వరలోనే వాటికి సంబంధించిన ఆధారాలతో ఉన్నత అధికారులను కలుస్తామని పేర్కొన్నారు. కన్వీనర్ రేస్ ఆదినారాయణ మూర్తి, కొరస రామ చంద్రయ్య, ఉబ్బ వెంకటేష్, తాటి రాంబాబు, శ్యామల, తురస కృష్ణబాబు, సవలం అరుణ, గోవిందరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆరాధన మహోత్సవాలు

భద్రాచలంకల్చరల్, (ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలోని చర్ల రోడ్డులో రాజుపేట నందు గల శ్రీరామ గాయత్రి ఆలయంలో శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆరాధన మహోత్సవాలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త ముగడ రామబ్రహ్మాచారి మాట్లాడుతూ ... శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారు వైశాఖ శుద్ధ దశమి రోజున సజీవ సమాధి అయిన పర్వదినం సందర్భంగా ఈ మహోత్సవం నిర్వహించుకోవడం జరిగిందని అన్నారు. స్వామి వారు చెప్పిన కాల భవిష్యత్తును స్వామి వారి కాల జ్ఞాన పత్రికలో వివరించినట్లు స్పష్టం చేశారు. కాలజ్ఞానంలోని విషయాలను విన్న వారికి, చదివిన వారికి, వ్రాసిన వారికి, ప్రకటన చేసిన వారికి, ప్రకటన చేసిన వారికి ఆయురారోగ్య, అఖండ ఐశ్వర్యాలు సిద్ధిస్తాయని తెలిపారు.

## ఎంసెట్ ఫలితాలలో లిటిల్‌ఫ్లవర్స్ విద్యార్థుల ప్రభంజనం

భద్రాచలంటౌన్, (ప్రభాతవార్త ::



శనివారం ప్రకటించిన ఎంసెట్ ఫలితాలలో లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించారని లిటిల్‌ఫ్లవర్స్ విద్యాసంస్థల డైరెక్టర్లు మాగంటి రమేష్‌బాబు, మాగంటి ప్రసాద్‌బాబులు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులైన మోడం మేఘన 3831 ర్యాంకు సాధించిన ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిచారని అన్నారు. గత నెలలో ప్రకటించిన ఇంటర్ పరీక్ష ఫలితాలలో మొదటి సంవత్సరం, ద్వితీయ సంవత్సరంలో రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిచిన లిటిల్ సంస్థలు ఎంసెట్‌లో కూడా ఉత్తమ ప్రతిభను కనపరిచి ర్యాంకులు సాధించడం పట్ల విద్యార్థులు విద్యాసంస్థల ఆవరణలో డైరెక్టర్లు మెమోంటో ఇచ్చి సత్కరించారు. లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలలో విద్యార్థులు ఇంటర్‌లోను ఎంసెట్‌లోను ఉత్తమ ప్రతిబను కనపరిచారని అన్నారు. ఈ విజయానికి కారకులైన విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. అధ్యాపకులు బషీర్‌తో పాటు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి -ఐఎఫ్‌టీయూ

భద్రాచలంక్రైం, (ప్రభాతవార్త :

భద్రాచలం గ్రామపంచాయతీ కార్యాలయంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టీయూ) ఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులు గత నెల నిరవధిక సమ్మె కాలపు జీతాలను ఇవ్వాలని, వారి సమస్యలు పరిష్కరించాలని గ్రామపంచాయతీ కార్యాలయ కార్యదర్శికు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కొండా చరణ్ మాట్లాడుతూ .. దాదాపుగా 25 రోజుల పాటు జరిగిన కార్మికుల సమ్మె కొనసాగుతుండగా కరోనా విపరీతంగా ప్రజలను పట్టి పీడిస్తున్న కారణంగా పరిసరాల పరిశుభ్రత అత్యవసరమైనందున అధికారుల సూచన మేరకు కార్మికులు విధుల్లో చేరారని గుర్తు చేశారు. చాలి చాలని జీతాలతో గ్రామపంచాయతీ కార్మికులు పడుతున్న బాధలు, ఇబ్బందులు అధికారులకు తెలియనివికావని, కావున మానవతా దృక్పథంతో ఆలోచించి సమ్మె కాలపు జీతాలను కార్మికులకు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మికులు సత్యం, నాగమణి, దుర్గా శివ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## అదనపు పౌర సంబంధాల అధికారిగా పూర్తి బాధ్యతలు పొందిన వెంకటరమణ

భద్రాచలం, (ప్రభాతవార్త :



సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలోని అదనపు పౌర సంబంధాల అధికారిగా జీ.వెంకటరమణ పూర్తి అదనపు బాధ్యతలను పొందారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను సమాచార పౌర సంబంధాల శాఖ హైద్రాబాద్ కమీషనర్ నుంచి ఉత్తర్వులు శనివారం జారీ అవ్వడంతో బాధ్యతలను అప్పగించడం జరిగిందని జిల్లా పౌరసంబంధాల అధికారి శీలం శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. సదరు అభ్యర్థి 1991వ సంవత్సరంలో జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం ఆదిలాబాద్‌లో తన ఉద్యోగ ప్రస్థానం ప్రారంభమైందని, 1999వ సంవత్సరంలో ఐటిడిఏ ఏటూరునాగారంలోని సహాయ ప్రాజెక్టు అధికారి కార్యాలయంలో ప్రచార సహాయకులుగా బదిలీపై 2013వ సంవత్సరంలో అదనపు పౌర సంబంధాల అధికారి కార్యాలయం భద్రాచలంకు బదిలీపై వచ్చి, 2016 అక్టోబర్ 11న కొత్త జిల్లాలు ఏర్పడినప్పుడు ఆర్డర్ టూ సర్వేపై నూతనంగా ఏర్పడిన నిర్మల్ జిల్లాకు వెళ్లి విధులు నిర్వహిస్తూ, ఏపీఎస్/ఏపీఆర్‌వోగా పదోన్నతిపై వనపర్తి జిల్లాకు వెళ్లడం జరిగిందని, సంవత్సరం మీద ఆరు నెలలు పనిచేసిన తరువాత ఓడిపై అదనపు పౌర సంబందాల అధికారి కార్యాలయం భద్రాచలంలో విధులు నిర్వహించి, అదనపు పౌర సంబంధిత అధికారిగా పదోన్నతిపై ఫిబ్రవరి 2021న సిరిసిల్ల జిల్లాకు వెళ్లి విధులు నిర్వహించి, తిరిగి ఓడిపై అదనపు పౌర సంబందాల అధికారి కార్యాలయం భద్రాచలంకు రావడం జరిగిందని, ఇప్పుడు పూర్తి స్థాయి అదనపు బాధ్యతలు తీసుకుని విధులు నిర్వహిస్తాడని ఆయన అన్నారు.

## భద్రాచలం స్పెషల్ జైలును తనిఖీ చేసిన జిల్లా న్యాయమూర్తి వసంత్‌పాటిల్

భద్రాచలంక్రైం, (ప్రభాతవార్త :



భద్రాచలం స్పెషల్ సబ్‌జైల్‌ను డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ కొత్తగూడెం చైర్మన్ (డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జీ) వసంత్‌పాటిల్ శనివారం తనిఖీ చేశారు. స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ హైద్రాబాద్ వారి ఆదేశానుసారం తనిఖీకు వచ్చినకు న్యాయమూర్తికు సబ్‌జైలు సూపరిండెంట్ జిడుగు ఉపేందర్ పుష్పగుచ్ఛ అందజేసి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. సిబ్బంది పోలీసు గౌరవ వందనం చేశారు. జైలులోకి ప్రవేశించి జైలు యొక్క పరిసరాలు, ఖైదీలకు ఉన్న వసతి, భోజనం సదుపాయాలు గురించి అడిగి తెలుసుకున్నారు. లీగల్ ఎయిడ్ లాయర్‌ను పెట్టుకునే సౌకర్యం గురించి వివరించారు. జైలులోని ఖైదీలకు అందుతున్న సౌకర్యాలు, వారిపై ఉన్న పర్యవేక్షణ పట్ల న్యాయమూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా న్యాయమూర్తి వసంత్‌పాటిల్ వెంట భద్రాచలం కోర్టు ఇంచార్జ్ ప్రథమ శ్రేణి న్యాయమూర్తి కే.సూరిరెడ్డి ఉన్నారు.

# ప్రకాశమ్మ కుటుంబాన్ని పరామర్శించిన మల్లు నందిని



మదిరరూరల్, మే 18, (ప్రభాతవార్త):
మధిరలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన 11వ వార్డు కౌన్సిలర్ గద్దల మాధురి భర్త గద్దల నాని మాతృమూర్తి ప్రకాశమ్మ కుటుంబాన్ని శనివారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని శనివారం పరామర్శించారు. ప్రకాశమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు సానుభూతి, సంతాపం తెలిపారు. అలాగే కాంగ్రెస్ నాయకుడు మోదుగు బాబు ఇంటికి వెళ్లిన మల్లు నందిని అక్కడ తేనేటి విందును స్వీకరించారు. ఈ సందర్భంగా బాబు ఎస్సీ కాలనీలో నెలకొన్న సమస్యలపై మల్లు నందిని చర్చించారు. త్వరలోనే సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని నందిని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, యన్నం కోటేశ్వరరావు, యర్రగుంట రమేష్, దారా బాలరాజు, కౌన్సిలర్లు మొండితోక నాగరాణి, కోనా ధనికుమార్, మోదుగు బాబు, మొండితోక సుధాకర్, గట్టిగుండె వంటి, దుబాసు ఏసు, గద్దల కిరణ్, గద్దల విజయ్, గద్దల రాజా, పుల్లూరి బాబు, గద్దల రూతమ్మ పాల్గొన్నారు.

# నేడు రామకృష్ణ భవన్ ప్రారంభం

బోనకల్, మే 18, (ప్రభాతవార్త)



డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా యువ కిశోరం, అమరజీవి కామ్రేడ్ సత్తెనపల్లి రామకృష్ణ భవన్ నేడు ఖమ్మంలో ప్రారంభం కానుందని సిపిఎం మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు తెలిపారు. ఖమ్మం ఖానాపురంలోని 11వ డివిజన్ కవిరాజ్ నగర్, వరదయ్య నగర్ ప్రాంతాల్లో బహిరంగ సభను, రెడ్‌షర్టు కవాతును జయప్రదం చేయాలని కోరారు. విద్యుత్ పోరాట యోధుడు, డివైఎఫ్ఐ జిల్లా యువకిశోరం అమరుడు సత్తెనపల్లి రామకృష్ణ పేరుతో స్థానిక ఇందిరా నగర్ సెంటర్లో నిర్మించిన సిపిఐ(ఎం) ఖానాపురం హవేలి కమిటీ నూతన కార్యాలయాన్ని ఆదివారం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. సాయంత్రం ఆరు గంటలకు ఈ భవనాన్ని కేరళ రాష్ట్ర శాసన సభ్యులు, ఆ రాష్ట్ర ఆరోగ్యశాఖ మాజీ మంత్రి, సిపిఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యురాలు కె.కె.శైలజ టీచర్ ప్రారంభిస్తారని తెలిపారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు హాజరవుతారని తెలిపారు. ఆఫీసు పక్కనే ఉన్న వినియోగదారుల ఫోరం స్థలంలో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ భవనానికి సత్తెనపల్లి రామకృష్ణ భవన్గా నామకరణం చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జరిగే రెడ్‌షర్టు కవాతు, బహిరంగ సభకు మండలంలోని యువత, ప్రజలు తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు.

# చినుకు పడితే చాలు కంచనపల్లి రోడ్డు అంతా జలమయం

రఘునాథపల్లి, మే 18 (ప్రభాతవార్త :
చినుకుపడితే చాలు మండలకేంద్రంలోని కంచనపల్లి వైపు వెళ్లే ప్రధాన రోడ్డు జలమయంగా తయారై వాహనదారులు ఇబ్బందులు పడుతూ ప్రమాదాలకు గురవుతున్నా కూడా ఏ ఒక్క అధికారి గానీ ప్రజాప్రతినిధి పట్టించుకున్న పాపాన పోలేదు. దీంతో అధికారులు, ప్రజాప్రతినిధుల తీరుపట్ల స్థానికులు, వాహనదారులు తిట్లపురాణం అందుకుంటున్నారు. నిత్యం మండలకేంద్రంలోని ఇదేరోడ్డుపై నుంచి కంచనపల్లి, శివాజీనగర్, మల్లంపల్లి, ఎల్లారెడ్డిగూడెం, బాణాజీపేట, గబ్బెట, కన్నాయిపల్లి, కోడూరు, రామన్నగూడెం, పాలకుర్తి, తొర్రూరు వంటి గ్రామాలకు చెందిన వందలాది మంది ప్రజలు వాళ్ల అవసరాల నిమిత్తం ఈదారి గుండానే ప్రయాణం చేస్తూ ఉంటారు. ఎప్పుడూ ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని నిత్యం ఈ రోడ్డు గుండా ప్రయాణించే వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక బాటసారుల పరిస్థితి అంటారా అసలు చెప్పనక్కర్లేదు. వర్షం కురిసిన ప్రతీ సారి వాహనదారులు, బాటసారులు ఎన్ని ఇబ్బందులు పడుతున్నా కూడా ఆర్ అండ్ బి అధికారులు కానీ ప్రజాప్రతినిధులు కానీ ప్రజాసమస్యలపట్ల దృష్టి సారించకపోవడం పట్ల వాళ్లకు ఎంత శ్రద్ధ ఉందో మనం అర్థం చేసుకోవచ్చు.

# తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి



మధిరరూరల్, మే 18, (ప్రభాతవార్త):
వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ కోరారు. శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో నియంతపాలనను గద్దెదించేదాక కేసులు, జైళ్లకు భయపడకుండా ప్రజల కోసం కొట్లాడిన వ్యక్తి మల్లన్న అని పేర్కొన్నారు. పట్టభద్రులందరూ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు చావా వేణు, దారా బాలరాజు, తూమాటి నవీన్‌రెడ్డి, షేక్.జహంగీర్, బోడేపూడి గోపి, కర్నాటి రామారావు, మొండితోక సుధాకర్, మువ్వా వెంకయ్యబాబు, మోదుగు బాబు, బండారు నర్సింహారావు, మహ్మద్ రహీం, గద్దం ప్రశాంత్, తుమ్మల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# పాలిసెట్ 2024 ఎంట్రెన్స్‌కు సర్వం సిద్ధం



మధిరరూరల్, మే 18, (ప్రభాతవార్త):
ఈనెల 24న జరుగనున్న పాలిసెట్ 2024 ఎంట్రెన్స్ పరీక్షకు ఏర్పాట్లు పూర్తిచేశామని ఖాజీపురం పాలిటెక్నిక్ కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ మల్యాల రామస్వామి తెలిపారు. మధిరలోని టీవీఎం, సీపీఎస్ పాఠశాలల్లో పాలిసెట్ ఎంట్రెన్స్ పరీక్ష కేంద్రాలను ఏర్పాటుచేశామని వివరించారు. శనివారం ఈ పరీక్షా కేంద్రాలను ఎంఈవో వై.ప్రభాకర్, ఎంట్రెన్స్ పరిశీలకుడు సురేందర్‌లతో కలిసి రామస్వామి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంట్రెన్స్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులందరూ తప్పనిసరిగా లేటెస్ట్ హాల్‌టిక్కెట్ డౌన్‌లోడ్ చేసి తీసుకొని రావాలని అలాగే ఆధార్‌కార్డు తప్పనిసరిగా తమ వెంట తెచ్చుకోవాలని సూచించారు. ఈనెల 24వతేదీ ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 1.30గంటల వరకు పరీక్ష జరుగుతుందని వివరించారు. విద్యార్థులు ఉదయం 10గంటల్లోగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.

# పిడుగుపడి రైతు మృతి

మధిరరూరల్, మే 18, (ప్రభాతవార్త):



పిడుగుపడి ఓ రైతు మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని రావుచంద్రాపురం గ్రామంలో శనివారం సాయంత్రం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన సంపసాల కృష్ణ(60)అనే రైతు సాయంత్రం 4గంటల సమయంలో గేదెలను మేత కోసం పొలం వద్దకు తోలుకెళ్లాడు. ఆసమయంలో భారీగా వర్షం పడుతుండటంతో ఓ చెట్టు కింద నిల్చొన్నాడు. ఈ సమయంలో ఒక్కసారిగా చెట్టుపై పిడుగు పడటంతో కృష్ణ అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. రైతు కృష్ణ మృతితో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

# ఖాతాదారులకు మెరుగైన సేవలందించడమే యాక్సిస్ బ్యాంకు ధ్యేయం



మధిరరూరల్, మే 18, (ప్రభాతవార్త):
మధిర పరిసర ప్రాంత ఖాతాదారులకు మెరుగైన సేవలందించడమే యాక్సిస్ బ్యాంకు లక్ష్యమని ఆబ్రాంచ్ మేనేజర్ జి.శివాజీ తెలిపారు. శనివారం బ్యాంకు ఉద్యోగి రాయబారపు రాజేష్‌తో కలిసి పలు ప్రాంతాల్లో పర్యటించి మార్నింగ్ మీట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ట్యాంకుబండ్ వద్ద వాకర్స్‌ను కలిసి బ్యాంకు సేవలను వివరించారు. తమ బ్యాంకునందు ఖాతా తీసుకున్న ఖాతాదారులకు అన్ని రకాల రుణాలు సకాలంలో అందిస్తామని తెలిపారు. పూర్తి వివరాలకు 9703909244, 9705206948లో సంప్రదించాలని సూచించారు.

# బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి



మధిరరూరల్, మే 18, (ప్రభాతవార్త):
ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, వరంగల్ నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమానందరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ దేవకి వాసుదేవరావు విజ్ఞప్తి చేశారు. శనివారం స్థానిక బీజేపీ కార్యాలయంలో నియోజకవర్గ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రేమానందరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రులకు కోరారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు పెరుమాళ్లపల్లి విజయరాజు, రామిశెట్టి నాగేశ్వరరావు, చిలివేరు సాంబశివరావు, పాపట్ల రమేష్, రామకృష్ణ పాల్గొన్నారు.

# సిమెంట్ బొంగు మీద పడి యువకుడి మృతి

మధిరరూరల్, మే 18, (ప్రభాతవార్త):



ప్రమాదవశాత్తూ సిమెంట్ బొంగు మీద పడి ఒడిశా రాష్ట్రానికి చెందిన వలస కూలీ మృతిచెందిన సంఘటన శనివారం మండల పరిధిలోని రొంపిమళ్ల గ్రామంలో జరిగింది. ఒడిశా రాష్ట్రానికి చెందిన వలస కూలీ రాజేష్(37) గ్రామంలో కాల్వ పనులు చేస్తున్న క్రమంలో సిమెంట్ బొంగు పైకి ఎత్తుతుండగా మీద పడి అక్కడికక్కడే మృతిచెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# వేసవి సెలవుల్లోనే ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు పూర్తి చేయాలి

## - టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి



కొత్తగూడెం ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:

ఉపాధ్యాయుల పదోన్నతులకు ఏర్పడిన న్యాయపరమైన ఆటంకాలన్నీ తొలగిపోయినందున గత అక్టోబర్‌లో అర్ధాంతరంగా నిలిపివేసిన బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను వెంటనే పున:ప్రారంభించాలని, గిరిజన సంక్షేమ పాఠశాలలు, గురుకులాల్లో ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులను కూడా వేసవి సెలవుల్లోనే పూర్తి చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి డిమాండ్ చేశారు. స్థానిక టీచర్స్ భవన్‌లో జిల్లా అధ్యక్షుడు కిషోర్‌సింగ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తొమ్మిదేళ్లుగా పదోన్నతులు, ఆరేళ్లుగా బదిలీలు లేక ఉపాధ్యాయులు, విద్యార్థులకు తీరని నష్టం జరుగుతుందని, సకాలంలో స్పందించి సమస్యలను పరిష్కారం చేయడంలో విద్యాశాఖ కమీషనర్ దేవసేన నిర్లక్ష్యం కారణంగానే పదోన్నతుల్లో ప్రతిష్టంభన ఏర్పడిందని, ఇటీవల ఎన్‌సీటీఈ ఇచ్చిన వివరణ, హైకోర్టు మధ్యంతర ఉత్తర్వుల ప్రకారం పదోన్నతులకు ప్రధానోపాధ్యాయులు పాఠశాల స్థాయి మారని సందర్భంలో, 23.08.2010కి పూర్వం నియామకమైన ఉపాధ్యాయులకు టెట్‌తో నిమిత్తం లేకుండా పదోన్నతులు ఇవ్వాలని స్పష్టం చేయబడిందని అన్నారు. ఉపాధ్యాయుల్లో టెట్ టెన్షన్ నుంచి ఉపశమనం లభించిందని, సీఎం ఆదేశాల మేరకు గురువారం యూఎస్పీసీ, జాక్టో ప్రతినిధులతో విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం చర్చలు జరిపారని, ఆ సందర్భంగా ఎన్నికల సంఘం అనుమతితో పదోన్నతులు, బదిలీల నిర్వహిస్తామని ఇచ్చిన హామీ అమలుకు సత్వరమే పూనుకోవాలని కోరారు. విద్యాశాఖ వైఫలాల్యల కారణంగా ప్రభుత్వ పాఠశాల పరిస్థితి రోజురోజుకుఇ దిగజారిపోతుందన్నారు. ఉపాధ్యాయ అర్హత పరీక్ష నిర్వహణలో సైతం విద్యాశాఖ అసమర్ధత వెల్లడైందన్నారు. జిల్లా నుంచి ధరఖాస్తు చేసిన వారికి హైదరాబాద్, మెదక్ జిల్లా నుంచి అప్లై చేసిన వారికి ఖమ్మం, సత్తుపల్లిలో టెట్ పరీక్షాకేంద్రాన్ని కేటాయించడాన్ని తీవ్రంగాఖండిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో రాజు, కృష్ణ, వెంకటేశ్వర్లు, రాజయ్య, భిక్కు, శంకర్, నరసింహారావులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# కార్మికోద్యమ నిర్మాత పర్సా శతజయంతి ఉత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించిన సీఐటీయూ రాష్ట్ర కమిటీ



కొత్తగూడెం అర్బన్, మే 18 - ప్రభాతవార్త:

కార్మికోద్యమ నిర్మాత, స్వాతంత్ర్య సమరయోధుడు, పాల్వంచ మాజీ ఎమ్మెల్యే, సీఐటీయూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొదటి అధ్యక్షుడు పర్సా సత్యనారాయణ శతజయంతి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు సీఐటీయూ అఖిలభారత కోశాదికారి ఎం.సాయిబాబు అన్నారు. 2023 జూన్ 2 నుంచి 2024 జూన్2వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా సీఐటీయూ రాష్ట్ర్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ శతజయంతి ఉత్సవాలు జరుగుతున్నాయన్నారు. కొత్తగూడెంలోని ఆ సంఘం కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పర్సా సత్యనారాయణ శతజయంతి ఉత్సవాల ముగింపు సందర్భంగా ఈ నెల 22వ తేదీ నుంచి జూన్ 2వ తేదీ వరకు పది రోజులు, జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో సీఐటీయూ అనుబంధ రంగాలు సింగరేణి పని కేంద్రాల వద్ద, పరిశ్రమల కేంద్రాల వద్ద సమీక్షా సమావేశాలు నిర్వహించి పర్సా జీవిత విషయాలు, పోరాటాలను వర్తమాన రాజకీయాలు, కార్మికుల సమస్యలపై సభలు నిర్వహించనున్నారన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు ఉద్యమ సాధన కోసం ఎమ్మెల్యే పదవికి పర్సా సత్యనారాయణ రాజీనామా చేశారన్నారు. జూన్ 1వ తేదీన కొత్తగూడెం క్లబ్‌లో శతజయంతి ఉత్సవాలు ముగింపు సభ ఉంటుందని, అన్ని యూనియన్లు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి బి.మధు, ఏజే రమేష్, బ్రహ్మాచారీ, జి.పద్మ, డి.వీరన్న, సత్య, దొడ్డ రవి, భూక్యా రమేష్‌లు పాల్గొన్నారు.

# ఘనంగావాసవీ మాత జయంతి వేడుకలు



జూలూరుపాడు, మే 18 - ప్రభాతవార్త:

ఆర్యవైశ్యుల కులదైవం ఆరాధ్య దైవం అయినటువంటి శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలను శనివారం మండలంలో ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య కుటుంబీకులు వారి స్వగృహాల్లో అమ్మవారి చిత్రపటాలకు ప్రత్యేకంగా పూజలు చేశారు. పిండివంటలు, స్వీట్లు తయారు చేసి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర నాయకురాలు తొండపు నాగమణి గృహంలో ప్రత్యేకంగా మందిరం ఏర్పాటు చేసి వివిధ రకాల మాలలతో అలంకరింపజేశారు. ఏర్పాటు చేసిన మందిరంలో అమ్మవారి చిత్రపటాన్ని ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. వివిధ రకాల పండ్లు, ఫలాలను నైవేద్యంగా సమర్పించారు. ఈ కార్యక్రమంలో తొండెపు నాగమణి, తొండెపు సరిత, కంచర్ల విజయలక్ష్మీ, వేముల అనురాధ, నంగునూరి సూర్యకుమారి, పెండ్యాల నదియా, తొండెపు ప్రియా, మృదుల, త్రివిశ్వాసగుప్త, తొండెపు నవీన్‌లు పాల్గొన్నారు.


# డీసీసీ బ్యాంకు మేనేజర్‌గా ప్రసన్నప్రియ బాధ్యతల స్వీకరణ



చంద్రుగొండ, మే 18 - ప్రభాతవార్త:

చంద్రుగొండ డీసీసీ బానయంకు మేనేజర్‌గా ప్రసన్నప్రియ బాధ్యతలు స్వీకరించారు. శనివారం ప్రస్తుత బ్యాంకు మేనేజర్ రాగమయి నుంచి బాధ్యతలు స్వీకరించారు. ప్రసన్న ప్రియ సారపాక డీసీసీ బ్యాంకు నుంచి బదిలీపై వచ్చారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న రాగమయి కొత్తగూడెం డీసేఈసీ బ్యాంకుకు బదిలీపై వెళ్లారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మేనేజర్‌ను బ్యాంకు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

# అగ్ని ప్రమాదంలో పూరిళ్లు దగ్ధం..



చంద్రుగొండ, మే 18 - ప్రభాతవార్త:

ప్రమాదశాత్తు పూరిల్లుకు విద్యుత్ షార్ట్ సర్క్యూ అయి ఇల్లు దగ్ధమైన ఘటన మండలంలో చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి... చంద్రుగొండ మండలం తిప్పనపల్లి గ్రామ పంచాయతీ మహ్మద్‌నగర్ గ్రామానికి చెందిన బడే సాహెబ్ (జోకర్)కు చెందిన పూరి గుడిసెకు శనివారం తెల్లవారు జామున షార్ట్ సర్క్యూట్ తగిలి నిప్పంటుకుంది. తెల్లవారు జామున కావడంతో అందరూ నిద్రమత్తులో ఉన్నారు. చుట్టుపక్కల వారు అగ్నికీలలు చూసి కేకలు వేయడంతో మత్తులో ఉన్న వారు ఒక్కసాఆరిగా తేరుకొని కట్టుబట్టలతో బయటకు పరుగులు తీశారు.



అప్పటికే అగ్ని కీలలు ఇళ్లు మొత్తం వ్యాపించడంతో ఇల్లు పూర్తిగా దగ్ధం అయింది. దీంతో ఇంట్లో ఉన్న సామాగ్రి, వస్తువులు, డబ్బు, బంగారం, వెండి పూర్తిగా దగ్ధమయ్యాయి. దీంతో కట్టుబట్టలతో బాధితులు నిరాశ్రయులయ్యారు. ఈ ప్రమాదంలో సుమారు రూ.5 లక్షల ఆస్తినష్టం సంభవించినట్లు బాధితుడు పేర్కొన్నాడు. రెక్కల కష్టంతో కూలీ పనులు చేస్తూ జీవనం సాగించే తమకు అగ్ని ప్రమాదంలో నష్టం వాటిల్లిందని ప్రభుత్వమే తమను ఆదుకోవాలని బాధితుడు వేడుకుంటున్నాడు.

# వ్యవవసాయ కూలీలకు సంక్షేమ పథకాలు అందించాలి:



కొత్తగూడెం అర్బన్, మే 18 - ప్రభాతవార్త:

వ్యవసాయ కూలీలకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి సంక్షేమ పథకాలు అందించాలని అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మచ్చ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... దేశంలో ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల రోజురోజుకు పేదరికం పెరిగిపోతోందని విమర్శి:చారు. ఏ ఆధారం లేఇన నిరుపేదలకు, వనయవసాయ కూలీలకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి సంక్షేమ పథకాలు అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకాన్ని రక్షించుకోవడం కోసం ఉద్యమాలు ఉధృతం చేస్తామని అన్నారు. ఉపాధి కూలీలకు రోజుకు రూ.600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంటి స్థలం లేని, భూమిలేని నిరుపేదలకు ఇంటిస్థలం, సాగు భూములు పంచాలని, సొంత ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో అన్నవరపు కనకయ్య, రేపాకుల శ్రీనివాస్, ముదిగొండ రాంబాబు, నిమ్మల వెంకన్న, గడ్డం స్వామి, వినోద, బత్తుల వెంకటేశ్వర్లు, మర్మం చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక సమస్యల పరిష్కారమే ఏఐటీయూసీ లక్ష్యం



కొత్తగూడెం టౌన్, మే 18 - ప్రభాతవార్త:

శనివారం నాడు కొత్తగూడెంలోని ఏఐటీయూసీ కేంద్ర కార్యాలయంలో ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్ మీడియాతో మాట్లాడారు. గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీ విజయం సాధించిందన్నారు. కొత్తగూడెంలోని హెడ్డాఫీస్‌లో గుర్తింపు సంఘంగా ఏఐటీయూసీ కార్మికుల పక్షాల నిలబడిందన్నారు. అధికారికంగా గుర్తింపు ధృవపత్రం ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం సింగరేణి యాజమాన్యం అందజేస్తుందన్నారు. ఎన్నికల కోడ్ ఉన్నందున కార్మికుల ఉద్యోగ పదోన్నతి, బదిలీలు ఆగిపోయాయని, ఎన్నికల విధి నిర్వహణలో అధికారులు, ఉద్యోగులు, సెక్యూరిటీ సిబ్బంది ఎంతో బాధ్యతగా నిర్వర్తించారని, వారికి రావాల్సిన అలవెన్సులు అందించలేకపోయారన్నారు. సింగరరేణిలోని ప్రతీ ఏరియాలో ఉన్న ఆస్పత్రుల్లో సరైన అంబులెన్స్‌ను నడపాలన్నారు. స్కాలర్‌షిప్ మెరిట్‌ను 57 మెటీరియల్ స్లాట్స్‌గా అనుమతించి అందరికీ అందించాలన్నారు. సింగరేణిలో పనిచేస్తున్న కార్మికుల పక్షాన నిలబడి వారిసమస్యలను అనునిత్యం వెంటాడి పరిష్కరించే యూనియన్ ఏఐటీయూసీనే అని చెప్పారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, మల్లికార్జున్, రమణమూర్తి, క్రిష్టఫర్, మాతంగి లింగయ్య, రాములు, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల మరమ్మత్తులను వేగవంతం చేయాలి : కలెక్టర్ ప్రియాంక ఆల



కొత్తగూడెం కలెక్టరేట్, ప్రభాతవార్త: అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మరమ్మతులను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి పనుల పురోగతిపై ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్, డీఆర్డీవో, డీసీవో, డీడీ ట్రైబల్ వెల్ఫేర్, జడ్పీ సీఈవో, ఈఈ, డీఈ, ఏఈలు, మండల నోడల్ అధికారులు, ఎంపీడీవో, ఎంఈవో, మున్సిపల్ కమిషనర్లతో శనివారం కలెక్టరేట్‌లో వీడియో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతు అమ్మ ఆదర్శ కమిటిల ఆధ్వర్యంలో జిల్లాలో 862 పాఠశాలల మరమ్మతుల పనులను నిర్వహిస్తున్నారన్నారు. పనులను నాణ్యతతో పూర్తి చేసేలా చర్యలు చేసేలా ఎంపీడీవోలు, ఎంఈవోలు పర్యవేక్షించాలన్నారు. వేసవి సెలవులు ముగిసి పాఠశాలల పున:ప్రారంభం నాటికి అన్ని పనులు పూర్తి అయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు. కేటాయింపుల్లో లేని పనులకు సోమవారం సాయంత్రం వరకు అంచనాలను అందజేయాలన్నారు. జూన్ 12న పాఠశాలల పున:ప్రారంభానికి ఘనంగా ఏర్పాట్లు చేయాలన్నారు.

– **టీఎస్‌ను టీజీగా మార్పు:** అబ్రివేషన్‌లో రాష్ట్రాన్ని టీఎస్‌గా సూచించే స్థానంలో ఇకపై టీజీని వినియోగించేలా కేంద్రం గెజిట్‌ను జారీ చేసిందని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల తెలిపారు. మార్చి నెలలో వాహనాల రిజిస్ట్రేషన్‌లకు టీజీని వినియోగించేలా అనుమతులు వచ్చాయని, ప్రస్తుతం అన్ని ప్రభుత్వ వ్యవహారాల్లో టీఎస్‌కు బదులుగా టీజీ వినియోగించేలా అనుమతులు వచ్చినట్లు తెలిపారు. జిల్లాలోని పీఎస్‌యు, ప్రభుత్వరంగ సంస్థలు, ఏజెన్సీలు టీజీగా మార్చుకునేలా శనివారం సర్క్యులర్‌ను విడుదల చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అన్ని కమ్యూనికేషన్లు, ఉత్తరప్రత్యుత్తరాలు, అధికారిక వ్యవహారాలు, వెబ్‌సైట్లలో టీజీతో ప్రారంభమయ్యేలా మార్పు చేయాలన్నారు. ఈ మేరకు తీసుకున్న చర్యలపై ఈనెల 25లోగా అన్నిశాఖల అధికారులు నివేదికలను అందజేయాలని, వాటిని సమీక్షించి ప్రభుత్వానికి అందిస్తామని తెలిపారు.




పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ

## మున్నూరు కాపుల సమస్యలు పరిష్కరించాలి

-మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య పటేల్



ములకలపల్లి, మే 18 ప్రభాతవార్త : రాష్ట్రవ్యాప్తంగా కాపులు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వం పరిష్కరించి అభివృద్ధికి బాటలు వేయాలని మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య పటేల్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం ములకలపల్లి మండల కేంద్రంలో మున్నూరు కాపులతో చైతన్యయాత్రలో భాగంగా సమావేశం నిర్వహించారు. మున్నూరు కాపుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషిచేయాలని, కాపుల సంక్షేమం కోసం సంక్షేమ భవన్ ఏర్పాటు చేయాలన్నారు. మున్నూరు కాపుల అభివృద్ధికి తోడ్పాటు అందించి ఆర్థికంగా ఎదిగేలా చూడాలన్నారు. మున్నూరుకాపులంతా ఐక్యంగా సమస్యలు సాధించుకోవాలని, అభివృద్ధిలో పయనించాలన్నారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు మేకల వెంకన్న, పువ్వాళ్ల మంగపతి, శెనగపాటి సీతారాములు, పువ్వాళ్ల లలితారావు, పుష్పాల చందర్‌రావు, మిర్యాల అవినాష్, శెనగపాటి అంజి, మిర్యాల శ్రీను, పసుపులేటి శ్రీను, బుగ్గారపు సత్యనారాయణ, పువ్వాళ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

***బాధితురాలికి పరామర్శ......***

ములకలపల్లి మండల కేంద్రానికి చెందిన శ్రీరాముల హరినాథ్ భార్య వరలక్ష్మి అంతుచిక్కని వ్యాధితో కాళ్లు, చేతులు పనిచేయక బాధపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కొండా దేవయ్య పటేల్ ఆమె ఇంటికి వెళ్లి పరామర్శించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తీసుకువస్తే నిష్ణాతులైన వైద్యులతో మాట్లాడి వైద్యం చేయిస్తామని హామీ ఇచ్చి ధైర్యం చెప్పారు. ఆయన వెంట రాష్ట్ర నాయకులు వల్లాల ప్రసాదరావు, యూఎస్ ప్రకాష్‌రావు, జిల్లా కన్వీనర్ ఆది కోటేశ్వరరావు, కో–కన్వీనర్ లంకా నర్సింహారావు, ములకలపల్లి మండల బాధ్యులు ఉన్నారు.

# ఎమ్మెల్సీగా ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించండి

**- గెలుపే లక్ష్యంగా బీజేపీ, టీడీపీ నాయకుల ఉమ్మడి కార్యాచరణ**



పాల్వంచ టౌన్, మే 18 - ప్రభాతవార్త: వరంగల్, నల్గొండ, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించాలని బీజేపీ, టీడీపీ నాయకులు గ్రాడ్యుయేట్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. పాల్వంచ వజ్ర హోటల్‌లో బీజేపీ, టీడీపీ నాయకులు కలిసి సంయుక్తంగా పత్రికా విలేఖరుల సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ... దేశం కోసం ధర్మం కోసం పనిచేస్తున్న ప్రధాని మోడీ సారధ్యంలో బీజేపీ అభ్యర్థి ప్రేమేందర్‌రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించడం ద్వారా శాసనమండలిలో నిరుద్యోగ సమస్యలపై పోరాడే అవకాశం లభిస్తుందని, నిరుద్యోగుల పక్షాన ప్రశ్నించే గొంతుకగా ఆయనకు ఒకసారి అవకాశం ఇవ్వాలని కోరారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం, నిరుద్యోగ భృతి ఇస్తామంటూ ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తానంటూ మాయమాటలు చెప్పి ఇచ్చిన హామీలను విస్మరించి నిరుద్యోగులను మోసం చేశారన్నారు. గ్రాడ్యుయేట్ ఓటర్లను మరోసారి మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని, కానీ ఓటర్లు వాళ్లను నమ్మే పరిస్థితి కనిపించడం లేదని అన్నారు. మోడీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం లక్షల కోట్ల నిధులను మంజూరు చేసిందన్నారు. టీడీపీ పట్టణ అధ్యక్షుడు కల్యాణం లక్ష్మీపతి మాట్లాడుతూ... ప్రేమేందర్‌రెడ్డి గెలుపు కోసం బీజేపీ, టీడీపీ నాయకులు సంయుక్తంగా, ఉమ్మడి కార్యాచరణ రూపొందించామనని, క్షేత్రస్థాయిలో ప్రతీ టీడీపీ కార్యకర్త, బీజేపీ నాయకులతో కలిసి ప్రేమేందర్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఖమ్మం పార్లమెంట్ నాయకులు వడ్లపూడి పూర్ణచందర్‌రావు, గద్దం అదిబాబు, శ్రీనివాసరావు, చింతలచెర్వు శ్రీనివాసరావు, రేపాక రమేష్, భూక్యా రవినాయక్, రంజిత్, గంగపురి దుర్గాప్రసాద్, వల్లపు మురళి, వంశీ, టీడీపీ నాయకులు వై. అప్పారావు, నాగేశ్వరరావు, నరేష్, చంద్ర రవి, శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎస్సీ,ఎస్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం



పాల్వంచ టౌన్, మే 18 - ప్రభాతవార్త: ఇందిరానగర్ కాలనీలోని కొమరంభీం కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ,ఎస్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వానపాకుల రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ నాయకుడు లాల్‌సింగ్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ... రాంబోయే వరంగల్, నల్గొండ, ఖమ్మం పట్టభద్రుల ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అఖండ మెజార్టీతో గెలిపిం చాలని, ప్రతీ కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేసి మల్లన్నను గెలిపించు కుందామన్నారు. సీఎం రేవంత్‌రెడ్డికి మల్లన్నను గెలిపించి కానుకగా ఇద్దామని, కాంగ్రెస్ పార్టీ కంచుకోట అయిన కొత్తగూడెం జిల్లా నుంచ పట్టభద్రులంతా విద్యావంతులంతా ఏకమై పట్టభద్రుల సమస్యలు విద్యా ర్థుల సమస్యలు, ప్రజా సమస్యలపైన నిత్యం తన వాణిని వినిపిస్తున్న మల్లన్నను గెలిపించుకుందామన్నారు. ఈ సమావేశంలో కసనబోయిన భద్రం, బాలు నాయక్, దేవీలాల్ నాయక్, నక్క కుమారి, ఉపేందర్, వెంకటమ్మ, లావణ్య, అశోక్, బాబు, నాయక్, కల్యాణ్, విజయ్‌లు పాల్గొన్నారు.

# డబుల్‌బెడ్‌రూం ఇళ్లను త్వరితగతిన పూర్తిచేయాలి

**- జెడ్పీ సర్వసభ్య సమావేశంలో జెడ్పీ చైర్మన్ కంచర్ల- హాజరైన ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, ఎమ్మెల్యే కూనంనేని**



కొత్తగూడెం, మే 18 - ప్రభాతవార్త: జిల్లాలో నిర్మాణ దశలో ఉన్న డబుల్‌బెడ్‌రూం ఇళ్లను త్వరితగతిన పూరినత చేయాలని, ఈ విషయమై ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ చూపాలని జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో జెడ్పీ చైర్మన్ పాల్గొని మాట్లాడుతూ.. వరిపంట సేద్యం పెరిగి ధాన్యం దిగుబడి ఎక్కువ అయినందున కొత్తగూడెం ఏరియాలోని బాయిల్డ్ రైస్ మిల్ నిర్మాణం కోసం స్థల సేకరణకు చర్యలు తీసుకోవాలని కోరారు. వేసవి ఎండల తీవ్రత ఉన్నందున మంచినీటి కొరత లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఎండల తీవ్రత ఉన్నందున ప్రజలు వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉన్నందున వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని గ్రామీణ వైద్యశాఖను కోరారు. వచ్చేది వర్షాకాలం సీజన్ అయినం దున గ్రామ పంచాయతీలలో పారిశుధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా పంచాయతీ శాఖ వారిని కోరారు. పారిశుధ్య కార్యక్రమాలు, గ్రామీణ నీటి సరఫరా, వైద్య, ఆరోగ్య శాఖ, వ్యవసాయం, విద్యాశాఖ, గ్రామీణ ఉపాధిహామీ పథకాలపై సమీక్షించి పలు విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్‌తో పాటు ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడినడ, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, జెడ్పీ సీఈవో ప్రసూనరాణి, అధికారులు, జెడ్పీటీసీలు పాల్గొన్నారు. జెడ్పీ సర్వసభ్య సమావేశం గురిం చి విలేఖరులకు పౌర సమా చార శాఖ అధికారు లు సమాచారం



# శభాష్... కాంపెల్లి సిస్టర్స్

- చదువులో రాణిస్తున్న సరస్వతి పుత్రికలు
- అక్క బాటలోనే చెల్లెలు...
- తల్లిదండ్రుల తోడ్పాటుతో విద్యలో రాణిస్తున్న అక్కాచెల్లెళ్లు
- వైద్యవృత్తే కీలకమంటున్న కాంపెల్లి తన్మయి, కిరణ్మయి
- మెడికల్‌లో 278వ ర్యాంకు సాధించిన కాంపెల్లి కిరణ్మయి





**పాల్వంచ, మే 18 – ప్రభాతవార్త:** "ఆ ఇద్దరు అక్కాచెల్లెళ్లు సరస్వతి అంశతో పుట్టినవారే అని చెప్పక తప్పదు... ఒకరిని మించి మరొకరు అన్నట్లుగా చదువులో రాణిస్తూ అందరితో శభాష్ అనిపించుకుంటున్నారు.. తమ తల్లిదండ్రులకు ఎంత పేరూ పలుకుబడి ఉన్నా కానీ తాము సాధిస్తున్న మార్కులు, ర్యాంకులతో వారిని కన్న తల్లిదండ్రులు ఇప్పుడు అందరినోట నానుతున్నారు... అక్క బాటలోనే చెల్లెలు... వారిద్దరూ పదో తరగతిలో పదికి పది జీపీఏలు సాధించారు... ఇక ఇంటర్‌లో అయితే వెయ్యి మార్కులకు 970కి పైగా మార్కులు తెచ్చుకున్నారు... ఎంసెట్ మెడికల్‌లో కూడా ఇద్దరూ మంచి ర్యాంకర్లు అయ్యారు... ఇప్పుడు అక్క ఎంబీబీఎస్ చేస్తుంటే... చెల్లెలు కూడా ఎంబీబీఎస్ చేయాలన్నదే తన లక్ష్యం అంటూ తన ర్యాంకు ద్వారా నిరూపించింది..." ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలిలా ఉన్నాయి...

చదువే పునాదిగా... విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు నినాదాన్ని నిజం చేస్తూ చదువులో సరస్వతి పుత్రికలుగా రాణించి పలువురి ప్రశంసలు అందు కుంటున్నారు పాల్వ ంచకు చెందిన కాంపెల్లి కనకేష్ పటేల్, సంధ్య దంపతుల కుమార్తెలు కాంపెల్లి తన్మయి, కాంపెల్లి కిరణ్మయిలు...



విద్యార్థికి ఆది గురువులు తల్లిదండ్రులు... తల్లిదండ్రులు అందించే తోడ్పాటును తమ లక్ష్యానికి అనుకూలంగా మలుచుకొని విద్యాబుద్ధుల్లో అత్యుత్తమంగా రాణించడం విద్యార్థి లక్షణం. ఆస్ఫూర్తికి నిలువెత్తు నిదర్శనం కాంపెల్లి సిస్టర్స్ చదువులో నేటిమేటిగా రాణిస్తున్న కాంపెల్లి తన్మయి, కిరణ్మయిల చదువుల ప్రస్థానాన్ని ఓసారి పరిశీలిస్తే కాంపెల్లి తన్మయి పటేల్ రెజీనా కార్మెల్ కాన్వెంట్ పాల్వంచలో 10వ తరగతిలో 10/10 జీపీఏ, ఇంటర్మీడియట్ నాగోల్ శ్రీచైతన్య జూనియర్ కాలేజీలో చదివి వెయ్యికి 974 మార్కులు సాధించింది. ప్రస్తుతం ఖమ్మం మమత మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం విద్యనభ్యసిస్తుంది. అక్క బాటలో తన్మయి చెల్లి కిరణ్మయి పటేల్ చదువే మైలురాయిగా దూసుకుపోతోంది. కిరణ్మయి పటేల్ రెజీనా కార్మెల్ కాన్వెంట్‌లో పదవ తరగతి విద్యనభ్యసించి 10/10 గ్రేడ్ పొందింది. ఇంటర్మీడియట్ హైదరాబాద్ శ్రీచైతన్య జూనియర్ కాలేజీలో బాచుపల్లిలో చదివి వెయ్యికి 973 మార్కులు సాధించింది. టీఎస్ ఎంసెట్ మెడికల్ విభాగంలో 278 ర్యాంకుతో వైద్య విద్యను అభ్యసించేందుకు సిద్ధమవుతోంది.

విద్యలో టాపర్లుగా నిలుస్తున్న కాంపెల్లి సిస్టర్స్‌ను పలువురు ఆదర్శంగా తీసుకుంటున్నారు. పాల్వంచ ప్రముఖుల నుంచి ప్రశంసలు పొందడం గర్వకారణంగా ఉందని తన్మయి , కిరణ్మయిలు తెలిపారు.



## ఎంసెట్ ఫలితాల్లో వెలాసిటి ర్యాంకుల విజయకేతనం

**ఖమ్మం విద్యావిభాగం, మే 18, ప్రభాతవార్త:** శనివారం ప్రకటించిన టిఎస్ ఎంసెట్ ఫలితాల్లో వెలాసిటి జూనియర్ కళాశాలకు చెందిన రెగ్యులర్, షార్ట్ టర్మ్ కోచింగ్ తీసుకున్న విద్యార్థినీ, విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించారు. వీరిలో పి.రమాదేవి 3396, కె.అనుష4679, సిహెచ్.లాస్య4866, వి.వాణి 4857, డి.రాహుల్ 5968, వి.నిఖిలేష్ 6356, ఎస్‌కె.సోహన్ అఫ్రోజ్ 6926, ఎల్.హేమంత్‌సాయి7564, ఆర్.జస్విత్ కుమార్ 8245, వి.రజిని 9456, ఎండి.హసీనా 10,432, ఎస్.లక్ష్మినవ్యశ్రీ 11850, బి.రవి 11986, జి.వెంకటేష్ 12459, ఆర్.సంతోష్ 13246, బి.శ్రీవేణి 13654, ఎ.నిహారిక 14686, కె.నిషిత 15747, జె.జీవని 16878, మొదలైన ఎన్నో ఉత్తమ ర్యాంకులు సాధించారు. 50వేల లోపు ర్యాంకులు సాధించినవారు 53మంది కలరు. ఇంతటి గొప్ప ర్యాంకులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను కళాశాల అకడమిక్ డీన్ మహ్మద్ యాకూబ్, చైర్మన్ శ్రీ శెట్టి లక్ష్మణ్‌రావు, కరస్పాండెంట్ మల్లోలు రవి, ప్రిన్సిపాల్స్ సిహెచ్ వెంకట్, తోటశ్యామ్ అధ్యాపకబృంద అభినందించారు. సహకరించిన విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎంసెట్ ఫలితాల్లో హార్వెస్ట్ కాలేజీకి ఉత్తమ ర్యాంకులు

**ఖమ్మం విద్యావిభాగం, మే 18, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ప్రకటించిన ఎంసెట్ ఫలితాల్లో తమ విద్యార్థినీ, విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచి మంచి ర్యాంకులు సాధించినట్లు హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల యాజమాన్యం తెలిపింది. 2023–24 విద్యా సంవత్సరానికి గాను తెలంగాణ రాష్ట్రంలో ఇంజనీరింగ్,అగ్రికల్చర్,ఫార్మసీ చదువుకొనుటకు నిర్వహించే ప్రవేశ పరీక్ష టిఎస్ఎంసెట్ ఈనెల 7వ తారీఖు నుండి 11వ తారీఖు వరకు నిర్వహించగా శనివారం ఫలితాలు విడుదలయ్యాయి. తమ కళాశాల నుండి ఇంజనీరింగ్ విద్యకుగాను 175 మంది విద్యార్థినీ, విద్యార్థులు పరీక్ష వ్రాయగా కె.ప్రణయ్ సంజన్ 684 ర్యాంకు సాధించి కళాశాల అగ్రస్థానంలో నిలిచారని తెలిపారు. జి.చిన్మయి 695 ర్యాంకు, వి.జస్వంత్ 723 ర్యాంకు, జి.రాజ్‌వర్ధన్ 900వ ర్యాంకు, ఎన్.అనీష్ 1156 ర్యాంకు, ఆర్.సాయి సంజయ్ 1197వ ర్యాంకు, వి.విష్ణుతేజ 1483 ర్యాంకులు సాధించారని వారు వివరించారు. ఎంపిసి విభాగంలో 5వేలలోపు 24మంది, 10వేల లోపు36మంది, 20వేలలోపు 54మంది ర్యాంకులు సాధించారన్నారు. వివిధ కేటగిరీలలో 30వేల లోపు ర్యాంకు వచ్చిన వారికి టాప్ కళాశాలల్లో సీటు సాధించే అవకాశం ఉందన్నారు. బైపిసి విభాగంలో తమ కళాశాల నుండి 30మంది విద్యార్థినీ, విద్యార్థులు పరీక్షకు హాజరవ్వగా కె.ప్రియతమ్ 371వ ర్యాంకు సాధించి కళాశాల అగ్రస్థానంలో నిలిచారన్నారు. ఎస్.గోకుల్ కిషోర్‌రెడ్డి 882వర్యాంకు, ఎమ్.నవదీప్ 984వ ర్యాంకు, జి.హేమసాయి 1234వ ర్యాంకు, కె.షారోన్ పెర్సిన్ 3355 ర్యాంకులు సాధించారన్నారు. బైపిసి విభాగంలో 5వేల లోపు 5గురు,10వేల లోపు 11మంది, 15వేల లోపు ర్యాంకులు 20 మంది సాధించారన్నారు.శనివారం హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్,ప్రిన్సిపల్ ఆర్.పార్వతిరెడ్డిలు విద్యార్థినీ, విద్యార్థులను అభినందించి భవిష్యత్తులో కూడా మరిన్ని విజయాలు సాధించాలని అభిలషించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకబృందం పాల్గొన్నారు.

# ప్రిలిమ్స్ పరీక్షకు పటిష్టచర్యలు చేపట్టాలి

**- చైర్మన్ మహేందర్‌రెడ్డి**

**కొత్తగూడెం కలెక్టరేట్, మే18 – ప్రభాతవార్త:** గ్రూప్1 సివిల్స్ ప్రిలిమినరి పరీక్ష నిర్వహణకు పటిష్ట చర్యలు చేపట్టాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్‌సీ) చైర్మన్ మహేందర్‌రెడ్డి అన్నారు. జూన్9న ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహిస్తున్న గ్రూప్ పరీక్ష నిర్వహణపై అన్ని జిల్లాల అధికారులతో రాష్ట్రవ్యాప్త వీడియో సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల, అదనపు కలెక్టర్ వేణుగోపాల్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ పరీక్షను ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించేలా జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థులకు అవసరమైన సదుపాయాలను కల్పించాలన్నారు. పరీక్షా నిర్వహణకు నిఘా వ్యవస్థ, సీసీ కెమెరాల పర్యవేక్షణ ఏర్పాటు చేసుకోవాలని, పరీక్షా



కేంద్రాల వద్ద బందోబస్తును కల్పించాలన్నారు. పరీక్షా కేంద్రాల పరిసరాలు, భవన నిర్మాణాల చుట్టు తగిన నిఘాను కల్పించాలన్నారు. మాస్‌కాపీయింగ్, పేపర్ లీకేజీలు చోటు చేసుకోకుండా పకడ్బందీగా వ్యవహరించాలన్నారు. పరీక్ష ముగిసే వరకు రీజినల్ కోఆర్డినేటర్లు చీఫ్ సూపరింటెండెంట్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. నిరంతర విద్యుత్ సరఫరా, వైద్యసిబ్బంది కేంద్రాల్లో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల మాట్లాడుతూ... పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిబంధనలకు అనుగుణంగా గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షను నిర్వహించేలా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలన్నారు. జిల్లావ్యాప్తంగా 8,875మంది అభ్యర్థులు పరీక్షకు హాజరవుతున్నారని వీరికి 21 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిలేదని, అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తరువాతే కేంద్రాల్లోకి అనుమతించాలన్నారు. పరీక్షా తేదిన ఉదయం 9గంటల నుంచి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించాలని, 10గంటలకు పరీక్షా కేంద్రాల గేట్లను మూసివేయాలన్నారు. ఎటువంటి తప్పిదాలకు ఆస్కారమివ్వద్దని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలుంటాయన్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్షలు కొనసాగుతాయన్నారు. దివ్యాంగులకు ప్రత్యేక గదులను ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, లైట్లు, ఫ్యాన్లు, మెడికల్ సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు. అభ్యర్థులకు ఇబ్బందులు లేకుండా సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఈనెల 22న హైదరాబాద్‌లో బయోమెట్రిక్ విధానంపై పోలీసు అధికారులకు శిక్షణా కార్యక్రమం ఉంటుదన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ వేణుగోపాల్, రీజినల్ కోఆర్డినేటర్ జగన్‌మోహన్‌రాజుతో కలిసి కలెక్టరేట్‌లోని స్ట్రాంగ్‌రూంను పరిశీలించారు.

## ఈవిఎం స్ట్రాంగ్ రూంలను తనిఖీ చేసిన రిటర్నింగ్ అధికారి

**ఖమ్మం, మే 18, ప్రభాతవార్త:** ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్‌లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ ఈవిఎం స్ట్రాంగ్ రూంలను ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ శనివారం తనిఖీలు చేశారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఈవిఎంల భద్రతకు అన్ని జాగ్రత్తలు చేపట్టాలని ఆయన అన్నారు. ఖాళీగా ఉన్న వెంటిలేటర్, కిటికీలను ఇటుకలతో మూసివేయాలన్నారు. వర్షపు జల్లులు లోనికి రాకుండా జాగ్రత్తలు చేపట్టాలన్నారు. స్ట్రాంగ్ రూంల భవనంపై స్లాబ్‌ను పరిశీలించారు. వర్షపునీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారులు అప్రమత్తంగా వుంటూ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు. సిసి కెమెరాలను పరిశీలించారు.ఎల్ఇడి స్క్రీన్స్‌పై 7 సెగ్మెంట్ల, పోస్టల్ బ్యాలెట్ల స్ట్రాంగ్ రూంల వ్యూను పరిశీలించారు.

భద్రతా సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు.

రిటర్నింగ్ అధికారి తనిఖీ సందర్భంగా ఆర్అండ్‌బి బిఎస్ఇ శ్యామ్‌ప్రసాద్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మహమూది, ఆర్అండ్‌బి ఏఇఇ విశ్వనాథ్,ఖమ్మం రూరల్ మండల తహశీల్దార్ రాంప్రసాద్, ఎంపిఓ రాజారావు, అధికారులు తదితరులు ఉన్నారు.

# టిఎస్ ఎంసెట్ -2024 ఫలితాలలో న్యూవిజన్‌దే అగ్రస్థానం



ఖమ్మం విద్యావిభాగం, మే18, ప్రభాతవార్త: ఎంసెట్-2024 ప్రవేశం కొరకు తెలంగాణ రాష్ట్ర స్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఎంసెట్ -2024 పోటీ పరీక్షల్లో నగరంలో న్యూవిజన్ జూనియర్ కళాశాల ర్యాంకుల ప్రభంజనాన్ని సృష్టించింది. రాష్ట్ర స్థాయిలో 102,157,231,245,409,465,492,563, 625,739,853,883 వంటి మరెన్నోఉత్తమ ర్యాంకులతో జిల్లాలోనే నెంబర్ వన్ స్థాయిలోనే కాక రాష్ట్రస్థాయిలోనూ నెంబర్ వన్ కళాశాలగా న్యూవిజన్ నిల్చిందని కళాశాల చైర్మన్ సిహెచ్‌జికె ప్రసాద్ తెలిపారు. తమ కళాశాల నుండి ఇంజనీరింగ్, అగ్రికల్చర్ విభాగంలో జి.మహశ్వి102, జి.శ్రీరామ్157, ఎస్.రుషి దర్‌రెడ్డి 231, కె.వర్షిత్ 245, ఎమ్.నితిష కుమార్409, పి.సుష్మిత 465, జి.సాయిలిఖిత్ 492, ఎండి.రిడా నస్రీన్ 563, పి.రేవంత్ 625, ఎమ్.పవన్‌కుమార్ 739, పి.గోవర్ధన్ సాయి 853, బి.ప్రభంజన్‌జాదవ్ 883, సిహెచ్ నయన్ 1179, వై.ప్రశాంతి 1245, సిహెచ్ భువన 1322, వంటి మరెన్నో ర్యాంకులు సాధించారని తెలిపారు. ఇంజనీరింగ్ అగ్రికల్చర్ విభాగం నుండి 550 మంది పరీక్షకు హాజరుకాగా వారిలో 10వేల లోపు86 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించారని తెలిపారు. జెఈఈ మెయిన్స్ ఫలితాలలో అలిండియా ఓపెన్ క్యాటగిరిలో 395వ ర్యాంకు 99.98 ఉత్తమ పర్సంటైల్‌తో అలిండియా ర్యాంకులను కైవసం చేసుకున్న న్యూవిజన్ అదే ఒరవడిని కొనసాగిస్తూ ఎంసెట్ 2024 ఫలితాలలో కూడా రాష్ట్ర స్థాయి అత్యుత్తమ ర్యాంకులను పొందడం మేము అందిస్తున్న ఉత్తమ శిక్షణకు ప్రబల తార్కాణమని తెలిపారు. రాబోయే నీట్, అడ్వాన్స్‌డ్ ఫలితాలలో కూడా తమ కళాశాల విద్యార్థులు అద్భుతమైన ర్యాంకులు సాధిస్తారన్న ఆశాభావం వ్యక్తం చేశారు. పరిమిత సంఖ్య గల విద్యార్థులతో న్యూ విజన్ కళాశాల విద్యార్థులు వారిదైనా ప్రతిభ చూపి మంచి ర్యాంకులు సాధించిన విద్యార్థులను అందుకు సహకరించిన తల్లిదండ్రులను న్యూవిజన్ విద్యాసంస్థల చైర్మన్ సిహెచ్‌జికె ప్రసాద్, డైరెక్టర్ సిహెచ్ గోపిచంద్, అకడమిక్ డైరెక్టర్ సిహెచ్ కార్తిక్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బ్రహ్మచారి, శ్రీనివాసరావు, అధ్యాపకబృందం పాల్గొని అభినందించారు.

# నేడు అంజాద్ పాషా కల్చరల్ అసోసియేషన్ గాన మాధురి




ఖమ్మం కల్చరల్, మే 18, ప్రభాతవార్త: ఖమ్మం గాంధీచౌక్ వర్తక సంఘ భవనంలో ఆదివారం సాయంత్రం 6.00 గంటల నుండి ఎస్.కె.అంజాద్ పాషా కల్చరల్ అసో సియేషన్ ఖమ్మం వారి (గాన మాధురి) కార్యక్రమాన్ని మొట్ట మొదటిసారిగా తెలుగు, హిందీ సినీ మధుర గీతాలు ఆలపించబడతాయని దీనికి అందరూ ఆహ్వానితులే అని అధ్యక్షులు ఎస్.కె.అంజాద్ పాష తెలిపారు. సినీ మధుర గీతాలను గాయకులు ఎస్.కె. అంజాద్ పాషా, ఎన్.వి.రమణ, కె.జనార్ధన్‌రావు, యండి.జాఫర్, ఎన్.ప్రకాష్,ఆకుల గణపతిరాజు, మోహ న్‌కృష్ణలు గాయనీమణులు నాగస్వర్ణశ్రీ, క్రిష్ణశబరి,రూప్సీ, పావని మొదలగు వారిచే ఈ కార్యక్రమం నిర్వహించబడుచున్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతలుగా రవీందర్, మొగిలి,రాంబాబులు ఇట్టి కార్యక్రమానికి సౌండ్ సిస్టమ్ తిరుమల అందిస్తున్నారని కావున అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ఉపకార వేతనాల కోసం దరఖాస్తుల ఆహ్వానం

ఖమ్మం విద్యావిభాగం, మే18, ప్రభాతవార్త: 2024-25 సంవత్సరానికి ఖమ్మం జిల్లాలోని విదేశాల్లో చదివే గిరిజన విద్యార్థిని విద్యార్థులకు ఉపకార వేతనానికి మే31లోగా దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిణి ఎన్.విజయలక్ష్మీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విదేశాల్లో మాస్టర్స్ సాయి పిహెచ్‌డి పోస్ట్, డాక్టోరల్ రీసెర్చ్ ప్రోగ్రాం నందు చదవాలనుకునే గిరిజన విద్యార్థిని, విద్యార్థులు ఈ పథకానికి అర్హులని అన్నారు. ఎంపికైన గిరిజన విద్యార్థినీ, విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం ద్వారా ఉపకార వేతనాలు అందించనున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన అర్హులైన గిరిజన విద్యార్థిని విద్యార్థులు ఈ నెల 31లోగా ఓవర్సీస్ ట్రైబల్.గౌట్.ఇన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకుని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిణి ఒక ప్రకటనలో కోరారు.

# ఘనంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి దినోత్సవ వేడుకలు



ఖమ్మం విద్యావిభాగం,మే 18, ప్రభాతవార్త: కలియుగంలో అధర్మాన్ని నిర్మూలించుటకు ధర్మాన్ని ప్రతిష్టించుటకు దైవతరాలకు ధ్యేయమైందని ఖమ్మం అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు ఖమ్మంనగర పాలక సంస్థ మాజీ కార్పొరేటర్ ట్రంక్‌రోడ్డు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ చైర్మన్ యర్రం బాలగంగాధర్ తిలక్ అన్నారు. అధర్మ దుష్టత్వాలను రూపుమాపుటకై ఆత్మ త్యాగం చేయుట అహింసాత్మక విధానంలోనే చరమస్థితి అని తిలక్ అన్నారు. ఖమ్మంనగరం ట్రంక్ రోడ్డులోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో అమ్మవారి జయంతి దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ సూక్త విధానేనా పంచామృత అభిషేకం, అమ్మవారి అష్టోత్తర శతనామ పూజ జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో తిలక్ భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. దుష్ట నిరంకుశ విధానం అంతరించి శిష్టత్వం వెల్లువిరియడం కోసం అమ్మవారు అగ్ని ప్రవేశం చేసి ఆత్మార్పణ గావించారని తెలిపారు. అహింసయుత త్యాగ మార్గాన్ని, సత్యాగ్రహ మార్గాన్ని జగన్మాత అనుసరించి దుష్టులకు కనువిప్పు కలిగించిందని చెప్పారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తత్వవేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ వంటి మహానుభావులు శ్రీ వాసవి కన్యకా మాతను ప్రథమ సత్యాగ్రహి అని ప్రశంసించారని తిలక్ గుర్తుచేశారు. సదా సర్వదా శ్రీ వాసవి మాతను మనసారా పూజించి తరించాలని తిలక్ భక్తకోటి కోరారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు నందనాగేశ్వరరావు, నంద పవన్‌కుమార్, బొజ్జోల్ల సత్యనారాయణ, ఉదయ్, అఖిల్, శివ, నాగేశ్వరరావు, నాగరాజు, అరుణ, కళ్యాణి,శ్రీలత, శ్రీదేవి పాల్గొన్నారు.

# 26న ఖమ్మంలో నెలనెలా వెన్నెల

ఖమ్మం కల్చరల్, మే 18, ప్రభాతవార్త: అమరజీవి అన్నాబత్తుల రవీంద్రనాథ్ కళా సాంస్కృతిక సంస్థ ఖమ్మం కళాపరిషత్ ప్రజానాట్యమండలి ఖమ్మంజిల్లా కమిటి సంయుక్త ఆధ్వర్యంలో తెలంగాణ బాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో ప్రతినెలా నిర్వహిస్తున్న నెల నెలా వెన్నెల 82వ నెల కార్యక్రమం ఈనెల 26న ఆదివారం ఖమ్మంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు మోటమర్రి జగన్మోహనరావు, ఎస్‌కుమార్, నామా లక్ష్మీనారాయణ, వేముల సదానందం తెలిపారు. కాళ్ల గ్రూప్ చైర్మన్ కాళ్ల పాపారావు ముఖ్య అతిధిగా హాజరయ్యే ఈ కార్యక్రమంలో ఆత్మీయ అతిధులుగా ప్రముఖ పారిశ్రామిక వేత్త బైరు హరినాథబాబు, జిల్లా ఎన్ఆర్ఐ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్‌బాబు బయ్యన హాజరవుతారని చెప్పారు. ఈ సందర్భంగా గంగోత్రి హైదరాబాద్ అస్తికలు నాటిక ప్రదర్శిస్తారని చెప్పారు. పిన్నమనేని మృత్యుంజయరావు రచనకు, నాయుడు గోపి దర్శకత్వం వహించారని చెప్పారు. అనంతరం రాయల్ డాన్స్ అకాడమీ కూచిపూడి నృత్యాలయం మాస్టర్ సంతోషిణి రెడ్డి బృందంచే కూచిపూడి నృత్య ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు చెప్పారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్



# టిఎస్ ఎంసెట్ ఫలితాల్లో రెజొనెన్స్ ప్రభంజనం

ఖమ్మం విద్యావిభాగం, మే 18, ప్రభాతవార్త: శనివారం ప్రకటించిన తెలంగాణ ఎంసెట్ -2024 ఇంజనీరింగ్, అగ్రి కల్చర్ ఫలితాలలో రెజొనెన్స్ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించి ఖమ్మం జిల్లాలోనే అగ్రగామిగా నిలిచారు. ఇంజనీరింగ్ విభాగంలో బి.కిరణ్‌కుమార్‌రెడ్డి 1541, ఎం.సాయిశ్రీ హర్ష 2205, కె.యశ్వంత్ 3699, పి.అంకుష్‌వర్మ 4413, పి.నిఖిల్‌సాయి 4451, డి.శ్రవిష్ట 4739, ఎం.సాయిలక్ష్మీ అంకిత 5389, ఎ.జీవన్‌కుమార్ 7295 వంటి ర్యాంకులు సాధించారు. అగ్రి కల్చర్ విభాగంలో గాదె హారిక 2543, వై.లిఖిత 4527, ఎ.సాయిప్రగ్న్య 7777, ఎండి ఫర్హీన్‌బేగం 8405 వంటి ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా డైరెక్టర్స్ ఆర్‌వి నాగేంద్రకుమార్, కె.శ్రీధర్‌రావు మాట్లాడుతూ ఇంతటి ఘన విజయం సాధించడానికి పటిష్టమైన ప్రణాళిక, అనుభవజ్ఞులైన అధ్యాపకబృందం, బోధనానుభవం కలిగిన మేనేజిమెంట్ ఈ విజయానికి కారణమని తెలియజేస్తూ ఇంటర్‌తో పాటే జెఈఈ, ఐఐటి, నీట్ వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు తగు శిక్షణనివ్వడం వలన ఇంతటి అద్భుత ఫలితాలు సాధించామని తెలిపారు. సాధారణ విద్యార్థులతో సైతం అత్యుత్తమ ఫలితాలు సాధించామన్నారు. ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ మూలంగానే ఇంతటి ఘన విజయం సాధించామని తెలిపారు. ఈ విజయానికి కారణమైన విద్యార్థులను, అధ్యాపకులను, తల్లిదండ్రులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్స్ ఆర్.వి.నాగేంద్రకుమార్, కె.శ్రీధర్‌రావు, ప్రిన్సిపల్స్ సతీష్, భాస్కర్‌రెడ్డి అధ్యాపకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎంసెట్ ఫలితాల్లో కృష్ణవేణి విజయకేతనం

ఖమ్మం విద్యావిభాగం, మే 18, ప్రభాతవార్త:



ఎంసెట్ పరీక్షా ఫలితాలలో కృష్ణవేణి కాలేజీ కళాశాల విద్యార్థులు విజయఢంకా మ్రోగించారు. జెఈఈ మెయిన్స్, ఇంటర్ ఫలితాలలో సత్తాచాటిన కళాశాల విద్యార్థులు తెలంగాణ ఎంసెట్‌లోను తమ ప్రతిభ కనబర్చారు. ఎస్.భరత్ తేజ 162, సిహెచ్ భరత్‌వంశి 862, కె.స్వాతి 1260, వై.గీతిక 1352, ఏ.ఇందు 4158, ఎండి మెహెక్ తబస్సుమ్ 4380, ఎన్.ప్రవల్లిక 5327, సిహెచ్ లక్ష్మి 5788, టి.కోమలి6686, వై.ఉమేష్ చంద్రన్ 7021, వి.శ్రీహిత 7045,జి.సాయి సైనిక 7484, పి.నవదీప్ 7657, కె.హరిప్రియా 7928, బి.మెర్సీ8087, టి.వర్ష 8108, కె.అక్షిత 8967, జి.దీప్తి 9762, వై.దేవిప్రియా 9828, బి.గణేష్ 9981 కళాశాలకు విద్యార్థులు ర్యాంకులు సాధించారు. అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను కృషి చేసిన అధ్యాపకులను కళాశాల డైరెక్టర్స్ గొల్లపూడి జగదీష్, మాచవరపు కోటేశ్వర్‌రావు, యార్లగడ్డ వెంకటేశ్వర్‌రావు, ప్రిన్సిపాల్ గుర్రం రాంచంద్రయ్య, అకడమిక్ ఇంచార్జి వంశికృష్ణ, ఏవో నిరంజన్‌కుమార్ అభినందించారు.




## ఎల్ఐఎఫ్ఐ కేంద్రకమిటి సభ్యుడిగా ఒర్రె వీరభద్రం

అశ్వాపురం,మే18,(ప్రభాతవార్త):



లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కేంద్రకమిటి సభ్యుడిగా వరంగల్ డివిజన్ పరిధిలోని భద్రాచలం బ్రాంచ్‌లో ఏజెంట్‌గా పనిచేస్తున్న మండలంలోని గొల్లగూడెంకు చెందిన ఒర్రె వీరభద్రం నియమిస్తూ శనివారం అఖిల భారత ఎల్ఐఎఫ్ఐ సెక్రటరీ జనరల్ భీమిశెట్టి మార్కండేయులు ద్వారా నియామకపు ఉత్తర్వులు అందుకున్నారు.ఒర్రె నియామకంపట్ల భద్రాచలం బ్రాంచ్ ఏజెంట్లు బంధువులు మిత్రులు అభినందనలు తెలిపారు.

## మున్సిపల్ కార్మికులకు బకాయిలు వెంటనే చెల్లించాలి

మణుగూరు,మే18,(ప్రభాతవార్త):



మణుగూరు మున్సిపల్ కార్మికులకు 2021జూన్ నుండి 2023మార్చివరకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని కోరుతూ శనివారం తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎం రాజేందర్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమీషనర్‌కు వినతిపత్రం అందజేశారు.అందులో ప్రధానంగా బట్టలు మాస్కులు చెప్పులు గ్లౌజులు సబ్బుల్లు కొబ్బరినూనె అందజేయాలని కోరారు. ప్రాణాన్ని ఫణంగాపెట్టి కార్మికులు చెత్తాచెదారం దుర్గంధం మధ్య పనిచేస్తూ ప్రజల ప్రాణాలను రక్షిస్తున్న కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలిపారు.వినతిపత్రం అందజేసినవారిలో యూనియన్ మణుగూరు బ్రాంచ్ కార్యదర్శి పొదుతూరి లక్ష్మీనారాయణ నర్సింహారావు దుర్గయ్య త్రిమూర్తులు పోశం సరస్వతి వున్నారు.

## 7వ తేదీలోగా కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు బ్యాంక్‌లో జమచేయాలి

మణుగూరు,మే18,(ప్రభాతవార్త):



సింగరేణి వ్యాప్తంగా అన్నివిభాగాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు యాజమాన్యమే ప్రతినెల 7వ తేదీలోగా వేతనాలు బ్యాంకులో జమచేయాలని కోరుతూ శనివారం కొత్తగూడెంలోని సింగరేణి డైరెక్టర్ పా ఎన్‌వికె శ్రీనివాస్‌కు (పర్సనల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ వెల్ఫేర్)డైరెక్టర్ ఈ అండ్ ఎం సత్యనారాయణరావుకు డైరెక్టర్ పిపిజి వెంకటేశ్వరరెడ్డికి సివిల్ జనరల్ మేనేజర్ టి సూర్యనారాయణకు ఐఎఫ్‌టియు నాయకులు మంగీలాల్ ఉప్పల శివరామకృష్ణ వినతిపత్రాలు అందజేశారు.అందులో ప్రధానంగా కాంట్రాక్టర్లు 15తేదీ వరకు బిల్లులు కావడంలేదని వేతనాలు జాప్యం చేయడంతో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని సింగరేణి యాజమాన్యం చొరవచూపి సకాలంలో వేతనాలు చెల్లించాలని కోరారు.

# తల్లిదండ్రులను పోషించాల్సిన బాధ్యత పిల్లలదే

మణుగూరు,మే18,(ప్రభాతవార్త):



వృద్ధులైన తల్లిదండ్రులను పోషించాల్సిన బాధ్యత పిల్లలదేనని మణుగూరు ఫస్ట్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ సూరిరెడ్డి కంభంపాటి స్పష్టం చేశారు.శనివారం మణుగూరులోని అమ్మ-నాన్న వృద్ధాశ్రమంలో మండల లీగల్‌సెల్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయచైతన్య సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.అనంతరం ఆశ్రమంలోని వృద్ధులతో మాట్లాడారు.వృద్ధుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.మీకు వచ్చే పెన్షన్ డబ్బులను మీ ఆరోగ్యంకోసం వైద్యఖర్చులకోసం ఉపయోగించుకోవాలని తెలిపారు.ఫించన్ రానివారు ఎవరైనా వుంటే వెంటనే దరఖాస్తు చేయించాలని ఆశ్రమ నిర్వాహకుడికి సూచించారు.వృద్ధుల యోగక్షేమాల కోసం తామెప్పుడు సిద్ధమని తెలిపారు.ఈ సందర్భంగా వృద్ధులకు పాలు పండ్లు బ్రెడ్డు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చిర్ర రవికుమార్ న్యాయవాదులు కుర్మ విజయరావు రామ్మోహన్‌రావు సర్వేశ్వరరావు పోశం భాస్కర్ సూర్యం లయన్స్‌క్లబ్ సభ్యులు పిల్లారిశెట్టి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలి

మణుగూరు,మే18,(ప్రభాతవార్త):



సైబర్ నేరాలపట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలని ఏఎస్పి నిజాం అలీ అన్నారు.శనివారం మణుగూరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని ప్రజలకు ప్రస్తుతం సైబర్ నేరాలు జరుగుతున్న తీరుతెన్నులను వివరించారు. ఫోన్‌లో అపరిచిత వ్యక్తులకు ఓటీపీలు చెప్పవద్దని మొబైల్‌లలో వచ్చే సైట్లలో లాగిన్ కావొద్దని సూచించారు.

## గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడి

కరకగూడెం,(ప్రభాతవార్త):



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం కలవలనాగారం శివారులోని అటవీ ప్రాంతంలో ఎస్సై ఎ రాజేందర్ సారధ్యంలో స్థానిక పోలీసులు గుడుంబా స్థావరాలపై శనివారం అటవీ ప్రాంతంలోని గుడుంబా స్థావరాలను గుర్తించి గుడుంబా నిల్వలను ధ్వంసం చేశారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ..గుడుంబా తయారీ దారులు పోలీసుల రాకను గమనించి పారిపోయారని,ఇకపై గ్రామంలో ఎవరైనా గుడుంబా తయారు చేసినా విక్రయించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నాటుసారా తయారీలో వినియోగించే ముడి సరుకు సరఫరా పాత్రలు,డ్రమ్ముల కొనుగోళ్లపై దృష్టి సారిస్తామన్నారు.



## నకిలీ విత్తనాలు విక్రయించే వారి లైసెన్స్ రద్దు చేసి కేసులు నమోదు చేయాలి

**-సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఆంగోత్ రాంబాబునాయక్**

సారపాక, (ప్రభాతవార్త):



పాల్వంచ మండల పరిధిలోని అంబేద్కర్ సెంటర్ నందు ఓ ఫెర్టిలైజర్స్ అండ్ సీడ్స్ యజమాని పుచ్చకాయల సురేందర్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని పాల్వంచ పట్టణ పోలీసుస్టేషన్‌లో 55 మంది రైతులతో ఎస్సై రాముకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ .. మండల పరిధిలోని కోడిపుంజుల వాగు, పూసల తండా, కరకవాడు, పునుకుల పెద్ద తండా, దుబ్బతండాగ్రామ రైతులకు సదరు వ్యాపారి ఏజెన్సీ ఏరియాలో పంటపై రైతులకు అవగాహన లేకుండా తక్కువగా ఉండడం వల్ల వారికి మోసం చేయాలనే ఉద్దేశంతో రైతులను నమ్మించి మాయమాటలు చెప్పి ఎకరానికి 40 నుంచి 50 బస్తాల ధాననయ పండుతుందని విక్రయించారని, కానీ పంట పూర్తి అయిన సమయంలో రైతులకు చేతికి కేవలం ఎకరానికి 10 నుంచి 12 బస్తాలు మాత్రమే పండిందని, ఒక్కొక్క రైతులకు ఎకరాకు రూ.35వేలు నష్టం వచ్చిందని, తద్వారా రైతులకు అనేక రకాలుగా ఆర్థిక పరమైన ఇబ్బందులను ఎదుర్కొన్నారని తెలిపారు. న్యాయం కోసం దుకాణం వద్దకు వెళ్ళిన రైతులను దూషించాడని, నలుగురిలో అవమానపరిచాడని, కావున సదరు వ్యాపారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మండల రైతులు సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్‌నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు గుగులోత్ భద్రునాయక్, స్థానిక మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థులు స్కాలర్‌ల కొరకు అంతర్జాలంలో ధరఖాస్తు చేసుకోండి

**-ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్**

భద్రాచలం, (ప్రభాతవార్త):



2024 -2025 విద్యా సంవత్సరంకు గాను విదేశాల్లో ఉన్నత విద్యనభ్యసించేందుకు గాను జాతీయ ఓవర్సీస్ స్కాలర్ షిప్ పథకం (ఎన్ఓఎస్) ద్వారా ఆర్థిక సహాయం పొందేందుకు ఆసక్తి కలిగిన గిరిజన విద్యార్థిని, విద్యార్థులు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అర్హులైన గిరిజన విద్యార్థిని, విద్యార్థులు ఈ నెల 31 వరకు ఓవర్సీస్.ట్రైబల్.జీవోవి.ఇన్ అంతర్జాలంలో ధరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.

# గ్రూప్-I ప్రిలిమినరీ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలి

**- పరీక్షా కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలి**

**- తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటుచేయాలి**

**- టీఎస్పీఎస్సీ చైర్మన్ మహేందర్‌రెడ్డి**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జూన్ 9వ తేదీన జరగనున్న గ్రూప్-1 ప్రిలిమినరీ ఎగ్జామ్‌కు అధికారులందరూ పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలని టీఎస్పీఎస్సీ చైర్మన్ మహేందర్‌రెడ్డి ఆదేశించారు. శనివారం గ్రూప్-1 ప్రిలిమినరీ ఎగ్జామ్‌కు సంబంధించిన ఏర్పాట్లపై అన్ని జిల్లాల కలెక్టర్లు, సీపీలు, ఎస్పీలు, డీసీపీ, ఏసీపీలతో టీఎస్పీఎస్సీ చైర్మన్ మహేందర్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లాలోని కలెక్టర్ కార్యాలయం నుంచి అదనపు కలెక్టర్, డీఎన్‌ఓ పింకేష్‌కుమార్, ఏసీపీ పీఎన్‌ఓ అంకిత్‌కుమార్ శంక్వార్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో టీఎస్పీఎస్సీ చైర్మన్ మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ పరీక్ష ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా కలెక్టర్లు, ఎస్పీలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠినచర్యలు తీసుకుంటామని



స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా అన్నివసతులు కల్పించాలని పేర్కొన్నారు. తగిన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని, ఈ మేరకు సీసీకెమెరాలను అమర్చాలని సూచించారు. సెల్‌ఫోన్లతోపాటు ఎలక్ట్రానిక్ సంబంధించిన వస్తువులను పరీక్ష కేంద్రాల్లోకి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించవద్దని ఆదేశించారు. ఓఎంఆర్ షీట్లు, ప్రశ్నపత్రాలను ఆయా పోలీస్ హెడ్‌క్వార్టర్లలో తగిన బందోబస్తుమధ్య ఉంచాలని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాలకు వాటిని పోలీసు ఎస్కార్ట్‌తో వాహనాల ద్వారా అత్యంత జాగ్రత్తగా తీసుకెళ్లాలని, సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరేలా చూడాలని సూచించారు. జూన్ 9న 10.30గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పరీక్ష జరుగుతుందని తెలిపారు. ఉదయం 9గంటల నుంచి అభ్యర్థులను కేంద్రాల్లోకి అనుమతించాలని, అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. అభ్యర్థులు, ఇన్విజిలేటర్లు సెల్‌ఫోన్లు తీసుకెళ్లకుండా ప్రత్యేక దృష్టి సారించాలని వివరించారు. పరీక్ష కేంద్రాల్లో కిటికీల వద్ద తగిన భద్రత సిబ్బందిని ఉంచాలని పేర్కొన్నారు. పరీక్షలకు సంబంధించి ఎలాంటి మాస్ కాపీయింగ్ పేపర్ లీకేజీ జరగకుండా పకడ్బందీగా వ్యవహరించాలని తెలిపారు. రీజనల్ కోఆర్డినేటర్స్, చీఫ్ సూపరింటెండెంట్లు పరీక్ష ముగిసే సమయం వరకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లో విద్యుత్ సరఫరా నిరంతరాయంగా ఉండేలా చూసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా మాట్లాడుతూ జూన్ 9న గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష జరగనున్న నేపథ్యంలో జిల్లాలో 14పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే మొత్తం 3697మంది అభ్యర్థులు గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష రాయనున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు పరీక్షా కేంద్రాలు సీసీకెమెరాల పర్యవేక్షణలో ఉంటాయన్నారు. అదేవిధంగా పరీక్ష సమయంలో 144సెక్షన్ అమల్లో ఉంటుందని, పరీక్షా కేంద్రాలకు సమీపంలో ఉండే జిరాక్స్ సెంటర్లను మూసివేయాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, ఫర్నీచర్, టాయిలెట్స్ తదితర మౌలిక వసతులను కల్పించాలని అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరాదని సూచించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల్లో మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సమావేశంలో జనగామ ఆర్డీవో కొమురయ్య, జడ్పీ సీఈవో అనిల్‌కుమార్, రీజనల్ కోఆర్డినేటర్ నర్సయ్య, డీఈవో రాము, వివిధ శాఖల సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఉపాధి కూలీలకు గాయాలు

*బచ్చన్నపేట, మే 18 ప్రభాతవార్త :*

రోడ్డు ప్రమాదంలో ఉపాధి కూలీలకు గాయాలు అయిన సంఘటన శనివారం మండలంలోని మొండికుంట సమీపంలో జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం చిన్నరామన్‌చర్ల గ్రామానికి చెందిన గుండ శారద, క్రరె సిద్దులు, క్రరె పద్మ ఉపాధి పనులు ముగించుకుని ద్విచక్రవాహనంపై ఇంటికి వెళ్లుతున్నారు. ఈక్రమంలో జనగామ-సిద్దిపేట ప్రధాన రహదారి మొండికుంట వద్ద రోడ్ క్రాస్ చేస్తుండగా గోపాల్‌నగర్‌కు చెందిన వ్యక్తి



తమ్మడపల్లి నుంచి బచ్చన్నపేటకు వస్తుండగా ద్విచక్రవాహనంతో టీవీఎస్ వాహనాన్ని ఢీకొట్టడంతో ముగ్గురికి గాయాలు అయ్యాయి. వెంటనే వారిని స్థానికులు జనగామ జిల్లా ఆస్పత్రికి తరలించారు. అదేవిధంగా టీవీఎస్ ఎక్సెల్‌ను ఢీకొట్టిన వ్యక్తికి ప్రాథమిక చికిత్స అనంతరం హైదరాబాద్‌కు తరలించారు. జనగామ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఉపాధి కూలీలను ఎంపీడీవో రఘురామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి బుర్ర భానుచందర్ పరామర్శించారు. మెరుగైన చికిత్స అందించాలని వైద్యులను ఎంపీడీఓ కోరారు.

## పల్లా జైలుకు పోవడం ఖాయం..!

**- ప్రజలను చెరువులోనుంచి తీసి బావిలో వేసినట్లయ్యింది**

**- ముత్తిరెడ్డి పోయి పల్లా వచ్చాడు**

**- కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

దొంగ ఓట్లతో గెలిచిన పల్లా రాజేశ్వర్‌రెడ్డి జైలుకు పోవడం ఖాయం అని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ఆరోపించారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం జిల్లాకేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో పట్టభద్రుల సన్నాహక సమావేశం నిర్వహించారు. సమావేశానికి డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అధ్యక్షత వహించగా ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌తోపాటు అభ్యర్థి తీన్మార్ మల్లన్న ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ జనగామ ప్రజలను చెరువులోనుంచి తీసి బావిలో వేసినట్లయ్యిందని, దొంగ ఓట్లతో



గెలిచిన పల్లా మీకు ఎమ్మెల్యే కానే కాదని, ఓడిపోయినా నైతికంగా గెలిచింది మాత్రం కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. ఇంతకాలం ఉన్న ముత్తిరెడ్డి పోయిండనుకుంటే ఇక పల్లా రాజేశ్వర్‌రెడ్డి వచ్చాడన్నారు. ఓట్లకోసం వచ్చే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని మూడు ఉమ్మడి జిల్లాలకు ఉన్న ఎమ్మెల్సీ పదవిని ఎందుకు వదిలేశాడో చెప్పాలని ప్రశ్నించారు. పట్టభద్రులు తన మొదటి ప్రాధాన్యత ఓటువేసి తనను ఆశీర్వదించాలని, మీ ఓటును వృధా చేయకుండా ఎప్పుడూ అండగా ఉంటానన్నారు. ఎమ్మెల్సీ బలమూరు వెంకట్ మాట్లాడుతూ ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త కష్టపడడంతో దొరల పాలన పోయిందన్నారు. దొంగ ఓట్లతోనే జనగామలో గెలువలేకపోయామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మూడునెలల ప్రజాపాలన కొనసాగాలి అంటే మల్లన్నను శాసనమండలికి పంపించాలన్నారు. జిల్లా ఎమ్మెల్సీ సమన్వయ కర్త భవాని రెడ్డి, కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న మహిళలు, యువకులు, వ్యాపారస్తులు తీన్మార్ మల్లన్న విజయంకోసం పనిచేస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వ అరాచకాల గురించి ప్రజలకు తన మీడియా ద్వారా తెలియచేశారని, ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టినా తట్టుకుని నిలబడిన వ్యక్తి మల్లన్న అన్నారు. విద్యకు ప్రాధాన్యత ఉన్నది కాబట్టి మొదటి ప్రాధాన్యత ఓటు మల్లన్నకు వేయాలని కోరారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ కొండల్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, యూత్‌కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బనుక శివరాజ్‌యాదవ్, పట్టణ అధ్యక్షుడు చెంచారపు బుచ్చిరెడ్డి, మహిళ అధ్యక్షురాలు బడికే ఇందిర, ఎన్‌ఎస్‌యుఐ అధ్యక్షుడు అభిగౌడ్, జక్కుల వేణుమాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## ధరణి, ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పూర్తిచేయాలి

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



శనివారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ధరణి, ప్రజావాణి, మీసేవ పెండింగ్ దరఖాస్తులపై సమీక్షించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలన్నారు. అలాగే ధరణి పెండింగ్ ధరఖాస్తుల ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. అదేవిధంగా మీసేవా పెండింగ్ దరఖాస్తులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈక్రమంలో ప్రతీరోజు ఈ పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియపై నివేదికను సమర్పించాలని తెలిపారు. సమావేశంలో ఆర్డీఓలు కొమురయ్య, వెంకన్న, ఈడీఎం దుర్గారావు, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల పధోన్నతులు, బదిలీలకు తొలగనున్న అడ్డంకులు

**- ఎమ్మెల్సీ కూర రఘోత్తము రెడ్డి**

*జనగామ టౌన్, మే 18 ప్రభాతవార్త :*

ఉపాధ్యాయుల పధోన్నతులు, బదిలీలకు అడ్డంకులు తొలగనున్నట్లు ఎమ్మెల్సీ కూర రఘోత్తము రెడ్డి తెలిపారు. శనివారం పీఆర్‌టీయు టీఎస్‌జనగామ జిల్లా శాఖ ఆధ్వర్యంలో 2023-24సంవత్సరానికి పదవ తరగతి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను పీఆర్‌టీయుటీఎస్ జనగామ జిల్లా శాఖ అధ్యక్షుడు కోల్ల మహిపాల్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి, పీఆర్‌టీయుటీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావు, గౌరవ అతిథులు పెద్ది వెంకటనారాయణ, వసంత మెమోరియల్ ట్రస్టు చైర్మన్, ఎంఈవో భగవాన్, డాక్టర్ కల్నల్ మాచర్ల భిక్షపతి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిధిలో 10/10జీపీఏ సాధించిన విద్యార్థులకు, మండల టాపర్స్‌కు వందశాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు 170మందిని ఘనంగా సన్మానించి ప్రతిభా పురస్కారం అవార్డులు అందించడం జరిగింది. ఈకార్యక్రమంలో ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించినందుకు విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు. అదేవిధంగా ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులకు సంబంధించి ఉన్న అడ్డంకులన్నీ తొలగిపోయాయని, త్వరలోనే మల్టీజోన్ 2గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల



పధోన్నతులు, స్కూల్ అసిస్టెంట్, ఎల్‌ఎఫ్‌ఎల్ హెచ్‌ఎం పధోన్నతులు, పండిట్స్ పధోన్నతులు బదిలీలు నిర్వహిస్తారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లాప్రధాన కార్యదర్శి నూకల ఎల్లారెడ్డి, పసునూరి సోమనారజు, ఐ.వెంకట్‌రెడ్డి, పి.యాదగిరి, రాజా సురేందర్‌రెడ్డి, పుల్లారెడ్డి, రమేష్, దోసపాటి శ్రీనివాస్, అంజిరెడ్డి, రామచంద్రం, ఆంజనేయులు, సత్యనారాయణ, సంతోష్‌కుమార్, నరసింహులు, అనిల్‌కుమార్, శ్రవణ్, ప్రమోద్‌రెడ్డి, వెంకన్న, శ్రీనివాస్, ప్రవీణ్‌కుమార్, బికోజి, సీతారామయ్య, సురేష్‌రెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా వాసవి అమ్మవారి 49వ జయంతి వేడుకలు

### 365 కలశములతో అభిషేకాలు

*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త*

శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి 49వ పుట్టిన రోజు వేడుకలను స్థానిక వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక శ్రీ



వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో అమ్మవారికి 365కలశములతో అమ్మవారికి సుగంధాభిషేకం, 102మంది కన్నెపిల్లలచే సామూహిక సహస్రనామ కుంకుమపూజలు, 108 సుహాసినిలతో కుంకుమార్చనలు ఘనంగా



జరిపారు. అదే విధంగా లలితాసమ స్ర నామార్చన, కుంకుమపూజలు, నీరాజన మంత్రపుష్పములను పురోహితుల ఆధ్వర్యంలో వైభవోపేతంగా జరిపారు. ముందుగా వేదమంత్రోశ్చారనల మధ్య మండప దేవ ఆవాహన, రుద్రాభిషేకంలు ఘనంగా జరిపారు. అనంతరం అమ్మవారి సన్నిధిలో అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు. పలువురికి తీర్థప్రసాదాలను అందజేయడం జరిగింది.

జయంతి వేడుకల నేపథ్యంలో అశ్వారావుపేట



వాసవి క్లబ్ ఆద్వర్యంలో చిన్నారులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు.

## హనుమజ్జయంతి రోజున రామాలయంలో ప్రత్యేక పూజలు

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*

జూన్ 1వ తేదీన హనుమజ్జయంతి సందర్భంగా భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను దేవస్థాన సహాయ కార్యనిర్వహణాధికారి భవాని రామకృష్ణ శనివారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఉదయం 9 గంటలకు శ్రీఆంజనేయ స్వామి వారి అభిషేకం (ఏకంతం)గా, తమలపాకుల పూజ, సాయంత్రం రాత్రి 8 గంటలకు శ్రీస్వామి వారితో కలిసి శ్రీ ఆంజనేయ స్వామి వారి తిరువీధి సేవ, విశేష భోగ నివేదన, వంటి విశేష కార్యక్రమాలు జరుగునని తెలిపారు. అదేవిధంగా ఉదయం నుంచి సుందరాకాండ పారాయణం ఇరువురు పండితులచే నిర్వహింపబడుతుందని పేర్కొన్నారు. ఉత్సవముల సందర్భంగా అశేషంగా విచ్చేయు హనుమన్ స్వాములు, భక్తుల సౌకర్యార్థమై స్వచ్ఛంద సంస్థల సహకారంతో మంచినీరు, మజ్జిగ వితరణ చేయబడునని, పడమర రాజగోపురం ఎదురుగా ఉచిత క్యూలైన్ వద్ద 1 ప్రసాద ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలియజేశారు.

## బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



భద్రాచలం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కాపుల సూరిబాబు అధ్యక్షతన పట్టణ 233 బూత్ సభ్యుల సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా మానె రామకృష్ణ మాట్లాడుతూ .. మే 27వ తేదీన జరిగే ఖమ్మం, నల్గొండ, వరంగల్ పట్టభద్రుల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఏనుగుల రాకేష్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. బూత్ కమిటీ సభ్యులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో మండల సమన్వయ కమిటీ సభ్యులు ఆకోజు సునీల్‌కుమార్, బత్తుల నర్సింహులు, అయినాల రామకృష్ణ, అంబటికర్ర కృష్ణ, నరసింహారావు, గురజాల వెంకటేశ్వర్లు, కుందూర్ అప్పారావు, పితాని భానుప్రసాద్, తన్నీరు సుబ్బారావు, ఇమామ్ ఖాసీం, రంజిత్, ప్రభుకుమార్, రోహిత్‌పాషా, వర్మ, తదితరులు పాల్గొన్నారు.

## విలేఖరిపై దాడిని ఖండించిన ఎమ్మెల్యే

*బయ్యారం,మే18,ప్రభాతవార్త*

బయ్యారం దిశ విలేఖరిపై ఈ నెల 13న పోలింగ్ రోజు జరిగిన దాడి అమానుషం అని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. శనివారం మండలంలోని ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం సందర్భంగా మాట్లాడుతూ సమాజానికి ఫోర్త్ ఎస్టేట్‌గా ఉన్న విలేఖరులపై దాడులు చేయడం సరైన పద్ధతి కాదని దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. మండలంలో ఏ సంఘటన చోటుచేసుకున్నా ఇరువురు సామరస్యంగా పరిష్కరించుకోవాలని అలా కాకుండా ఎన్నిక నియమనిందనలు ఖాతరు చేయడకుండా చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం హేయమైన చర్య అన్నారు. సమాజంలో ఇలాంటి సంఘటనలు చోటుచేసుకోవడం దురదృష్టకరం అన్నారు.

## ఘనంగా వాసవీ జయంతి వేడుకలు



*అన్నపురెడ్డిపల్లి, మే 18, ప్రభాతవార్త*

ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు శనివారంమండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం, వాసవీక్లబ్ఆద్వర్యంలోశ్రీబాలాజీవేంకటేశ్వర స్వామివారి దేవాలయం నుండి అమ్మవారిని ఊరేగింపుగా శ్రీ వాసవీ విఘ్నేశ్వర కళ్యాణ మండపానికి తీసుకువచ్చిఅభిషేకాలు, మహిళలచే సామూహిక కుంకుమ పూజలు జరిపించారు. అనంతరం అన్నప్రసాద వితర ణ చేశారు. ఈ కార్యక్రమాలలో ఆర్యవైశ్య మండల అధ్యక్షులు దోసపాటి శంకర్రావు, సెక్రటరీ ప్రవీణ్, ట్రెజరర్ ప్రదీప్‌లతోపాటు గ్రామ పెద్దలు వనమా గాంధీ, జంగాల శ్రీనివాసరావు, దోసపాటిరాంబాబు పాల్గొన్నారు.

## కన్యకాపరమేశ్వరి అమ్మవారి జన్మదినోత్సవం

*దమ్మపేట,ఏజెన్సీ,మే,18,ప్రభాతవార్త*

;కన్యకాపరమేశ్వరి అమ్మవారి జన్మదిన వేడుకలను దమ్మపేట మండల ఆర్యవైశ్య సంఘం,వాసవి క్లబ్ అద్వర్యంలో శనివారం అయ్యప్ప దేవలయంలో ఘనంగా నిర్వహంచారు.సంఘ నాయకులు మాట్లాడుతూ ఆర్యవైశ్యుల ఇంటి ఆడపడుచు,ఇలవేల్పుగా పూజించే శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి జన్మదినోత్సవ సందర్భంగా శనివారం ఉదయం 6 గం;ల నుండి కలశస్థాపన,పంచామృత అభిషేకలు,నూతన వస్త్రాలంకరణ,మహిళలచే సామూహిక కుంకుమ పూజలు,నారాయణ సేవ,అన్న ప్రసాద వితరణ నిర్వహిచామన్నారు.యావన్మంది ఆర్యవైశ్యులు ఈ కార్యక్రమంలోపాల్గోని వియవంతం చేసిన మండల ఆర్యవైశ్య సంఘం,వాసవి సభ్యులకు మరియు అమ్మవారి భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు పసుమర్తి రామభద్రం,పట్టణ అధ్యక్షులు దారా ప్రసాద్,వాసవి క్లబ్ అధ్యక్షులు అత్తులూరి సతీష్,ఆర్యవైశ్య మహాసభ స్టేట్ కౌన్సిల్ మెంబర్ దారా మల్లిఖార్జున్ రావు,కక్కిరాల రమేష్,మాజీ సెక్రటరీ దారా యుగంధర్,గౌరవసలహాదారు అద్దంకి లక్ష్మీనారాయణ,మాడా లక్ష్మీనారాయణ,దారా వెంకటేశ్వరావు,సాయిరాం, వినోద్,ప్రదీప్,సురేష్, సత్యనారాయణ తదితరులు పాల్గోన్నారు.

## స్కూల్స్ ప్రారంభం కంటే ముందే యూనిఫామ్స్ సిద్ధం చేయాలి

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్,మే18,ప్రభాతవార్త*

ఈ యేడాది స్కూల్స్ ప్రారంభం కాకముందే విద్యార్థిని విద్యార్థుల యూనిఫామ్స్ సిద్ధం చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు అన్నారు. శనివారం ఏకరూప దుస్తుల స్టోరేజ్ పాయింట్‌ను సందర్శించి మాట్లాడుతూ మండలాల వారిగా టిఎస్‌సివో సహకారంతో క్లాత్‌ను కట్‌చేసి వీలైనంత త్వరగా అన్ని మండలాలకు పంపించాలని ఆదేశించారు. మండలాల వారికి పంపించే క్రమంలో రూట్‌మ్యాప్ ప్రకారంగా పంపించాలన్నారు.




### అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## దమ్మపేటలో వాసవి అమ్మవారి జన్మదిన వేడుకలు



*దమ్మపేట, మే 18 ప్రభాతవార్త*

మండల కేంద్రం దమ్మపేటలో శనివారం శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో స్థానిక అయ్యప్పస్వామి దేవాలయ ప్రాంగణంలో గల వాసవి అమ్మవారికి



ప్రత్యేక పూజలు జరిపారు. అమ్మవారికి కుంకుమపూజలు, లలిత సహస్రనామార్చనలు, కళవ పూజా మహోత్సవాలను నిర్వహించారు. మద్యాహ్నం అమ్మవారి సన్నిధిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సామూహిక కుంకుమ పూజలు జరిపి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం దమ్మపేటలో అమ్మవారి శోభాయాత్రను నిర్వహించారు.

## కళాశాల ప్రవేశం కొరకు 23న స్పాట్ కౌన్సెలింగ్

*దమ్మపేట, మే 18 ప్రభాతవార్త:*

మండలంలోని అంకంపాలెంలో గిరిజన సంక్షేమ గురుకుల బాలికల జూనియర్ కళాశాల మొదటి సంవత్సరం ప్రవేశం కొరకు ఈనెల 23న స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని ఖమ్మం రీజియన్ కోఆర్డినేటర్ టివి రాజు, అంకంపాలెం కళాశాల ప్రిన్సిపాల్ బి దేవిడ్‌లు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు మాట్లాడుతూ ఇంటర్ ప్రథమ సంవత్సరం ప్రవేశం కొరకు భద్రాచలం ట్రైబల్ వెల్ఫేర్ కళాశాలలో ఉదయం 9గంటలకు



కౌన్సిలింగ్ జరుగుతుందన్నారు. కావున 2023-24 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థినిలు ఈ కౌన్సిలింగ్‌కు హాజరు కావాలని తెలిపారు. కావున విద్యార్థినిలు తమ ఒరిజినల్ సర్టిఫికెట్‌లు టిసి, టెన్త్ మెమో, ఆదాయ, కుల దృవీకరణ, ఆధార్, పాస్ ఫొటోస్‌తో హాజరు కావాలని పేర్కొన్నారు.

## ట్రాన్స్‌ఫారంను డీ కొన్న లారీ విద్యుత్ అంతరాయం

*అశ్వారావుపేట రూరల్, మే 18ప్రభాతవార్త:*



ప్రమాదవశాత్తు లారీ ట్రాన్స్ ఫారంను ఢీ కొన్న స ం ఘ ట న శనివారం మండల కేంద్రం అశ్వారావుపేటలో చోటు చేసు కుంది. ఖమ్మం వైపుగా వెళ్తున్న లారీ అదుపుతప్పి రోడ్డు పక్కన గల ట్రాన్స్‌ఫారంను వేగంగా ఢీ కొట్టింది. దీంతో ట్రాన్స్‌ఫారం పడిపోవడంతో వెంటనే విద్యుత్ శాఖ అధికారులు కరెంట్ సరఫరాను నిలుపుదల చేసి మరమ్మత్తులు చేసి విద్యుత్‌ను పునరుద్ధరించడం జరిగింది.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# నిధుల లేమితో గ్రామ పంచాయితీ

**- గ్రాంట్ విడుదల చేయని ప్రభుత్వాలు - 22 నెలలుగా రాష్ట్రం, 5 నెలలుగా కేంద్రం**

**- అగమ్య గోచరంగా పంచాయతీల నిర్వహణ - వేసవిలో మరింత ప్రభావం చూపుతున్న నిధుల లేమి**

*కారేపల్లి, మే 18,, ప్రభాతవార్త :*

అభివృద్ధి నిధులు విడుదల కాకపోవడంతో నేడు గ్రామపంచాయతీల పరిస్థితి దుర్భరంగా మారింది పంచాయతీ సిబ్బందికి నెలల తరబడి వేతనాలు ఇవ్వకపోవడంతో పంచాయతీ సిబ్బందికి నెలల తరబడి వేతనాలు ఇవ్వకపోవడంతో పాటు చిన్న పనులకు సైతం పైకం లేక ప్రభుత్వ నిధుల కోసం నిరీక్షిస్తున్న తీరు ప్రభుత్వ మారితే ప్రజల జీవితాలు బాగుపడతాయని తమ ఊర్లు అభివృద్ధి చెందుతాయని ఆశించి భంగపడటం సగటు మనిషికి షరా మామూలు అయింది. గత ప్రభుత్వం పనిచేయలేదనే వ్యతిరేకతతో ప్రజలు మరోక పార్టీకి అధికారాన్ని కట్టబెడితే ఈ ప్రభుత్వము కూడా అదే దారిలో నడుస్తుండటం గమనార్హం గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలు అనే నినాదంతో గ్రామాలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వాలు రాష్ట్ర ఆర్థిక సంఘం నుంచి ప్రతినెల నిధులను కేటాయిస్తూ ఉంటాయి. కేంద్ర ప్రభుత్వం సైతం కేంద్ర ఆర్థిక సంఘం నుంచి నిధులను గ్రామాలకు విడుదల చేస్తాయి. తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల కోసం ప్రత్యేక ప్రణాళికలు చేపట్టి అభివృద్ధి చేయాలనే లక్ష్యంగా నిధుల విడుదల ప్రారంభించింది. మొదట్లో బాగానే ఉన్నా సుమారు గత 22 నెలల నుంచి రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు రావడం ఆగిపోయాయి. దీంతోపాటుగా కేంద్ర ఆర్థిక సంఘం నిధులు రావడం ఆగిపోయాయి. దీంతో పాటుగా కేంద్ర ఆర్థిక సంఘం నిధులు సైతం సుమారు ఐదు నెలలుగా పంచాయతీలకు జమ కావడం లేదు. గత 22 నెలలో కేవలం ఒక నెల మాత్రమే పంచాయతీల ఖాతాలకు రాష్ట్ర ప్రభత్వం జనాభా ప్రాతిపదికన నగదును జమ చేసింది. ఇలా నిధుల లేమితో పంచాయతీల నిర్వహణ అస్తవ్యస్తంగా మారిపోయింది. గ్రామాలలో ఏ చిన్న పని చేయాలన్నా డబ్బుతోనే



ముడిపడి ఉంటుంది. ఐదు నెలల నుంచి పంచాయతీలో పనిచేసే మల్టీపర్పస్ సిబ్బందికి జీతాలు సైతం ఇవ్వకుండానే పంచాయతీ కార్యదర్శులు నెట్టుకొస్తూ పనులు చేపిస్తున్నారు. ఒకవైపు ఉన్నతాధికారుల ఆదేశాలు, మరొకవైపు స్థానిక గ్రామ ప్రజలు, రాజకీయ ప్రతినిధుల నుంచి ఒత్తిళ్లతో క్షేత్రస్థాయిలో పనిచేసే కార్యదర్శులు మానసిక వేదనకు గురవుతున్నారు. నిధుల లేమితో పనులు చేయించడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడమే కాకుండా పంచాయతీ సిబ్బందిని పనిచేయించడం కత్తి మీద స్వాముల తయారైంది. ఒక గ్రామపంచాయతీలో నెలవారీ నిధులతో సిబ్బంది జీతాలు, ట్రాక్టర్ ఈ ఎం ఐలు, వాటి నిర్వహణ, ఇతర పారిశుధ్య కార్యక్రమాలు, విద్యుత్ బిల్లులు లాంటి ఎన్నో అంశాలు ముడిపడి ఉంటాయి. రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు సమారు 22 నెలల నుంచి జమ కాకపోయినా కేంద్రం నిధుల రావడంతో ఇప్పటివరకు పంచాయతీలు కాలం గడుపుకుంటూ వచ్చాయి. సుమారు గత ఐదు నెలల నుంచి కేంద్రం నిధులు సైతం జమ కాకాపోవడంతో పంచాయితీలలో ట్రాక్టర్ ఈ ఎం ఐ లు కట్టలేక, పంచాయితీ సిబ్బందికి జీతీలు చెలించలేని పరిస్థితి నెలకొంది, చిన్న పంచాయతీలకు నిధులలేమి సమస్య పెద్దగా ఇబ్బంది పెట్టకపోయినా పెద్ద పంచాయతీలు మాత్రం నిధులు లేమి బారినబడి నిధులో రామచంద్ర అంటూ ఎదురుచూస్తున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు గడుస్తున్నా పంచాయతీల నిధులు మాత్రం విడుదల చేయలేదు. పంచాయతీ కార్యదర్శుల జీతాలు గత ప్రభుత్వం ఆలస్యంగా వేయడంతో సదరు ఉద్యోగులు గత ప్రభుత్వంపై వ్యతిరేకత ఏర్పడింది, అయితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం జీతాలను ఒకటి నుంచి 5వ తేదీలోపే జమ చేస్తున్నా ఆ జీతాలు మొత్తం పంచాయతీలో పనిచేసేందుకు ఖర్చు చేయాల్సిన పరిస్థితి నెలకొంటుందని పంచాయతీ కార్యదర్శులు అంతర్ మథనం చెందుతున్నారు ప్రస్తుత వేసవికాలం కావడంతో ఎక్కడా కూడా నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులు ఆదేశాలు జరీ చేస్తూ సమావేశాలు నిర్వహిస్తున్నారు. క్షేత్రస్థాయిలో పరిస్థితి చూస్తే గ్రామాలలో తలెత్తే చిన్న చిన్న పైపులైను లీకేజీలను సైతం మరమత్తులు చేయించలేని విధంగా ఆర్థిక పరిస్థితి నెలకొంది. ఇలాంటి పరిస్థితులలో ఏం చేయాలో దిక్కుతో చని విధంగా క్షేత్రస్థాయిలో పనిచేసే అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సకాలంలో గ్రామపంచాయతీలకు నిధులు విడుదల చేస్తే ఆటంకాలు తలెత్తకుండా ఉంటాయి.

## నాణ్యమైన విత్తనాలు అందించాలి :సిఐ



*కారేపలి, మే 18, ప్రభాతవార్త :*

రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించి మంచి పేరు సాధించాలని సింగరేణి సిఐ తిరుపతి రెడ్డి అన్నారు. శనివారం సింగరేణి మండల కేంద్రమైన సింగరేణి పెట్రోల్ బంకు సమీపంలో ఆర్కే అగ్రి ప్రొడక్ట్స్ విత్తనాలు, పురుగుమందల దుకాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రధానంగా వ్యవసాయం ఆధారంగా ఈ ప్రాంత ప్రజల జీవనం సాగిస్తారని నాణ్యమైన సరుకులు అందించి వారి శ్రమకు సరైన ప్రతిఫలం రైతులకు కావలసిన అన్ని రకాల విత్తనాలను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. విత్తనాలు ఎరువులు పొందిన రైతులకు తప్పకుండా బిల్లులను అందజేయాలని తెలిపారు. సరసమైన ధరలతో మన్నిక గల విత్తనాలను విక్రయించి మంచి పేరును పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కారేపల్లి సీఐ తిరుపతి రెడ్డి, షాప్ యజమానులు కృష్ణ, రాజు, నాయకులు దేవులా నాయక్, లాలు నాయక్, భగవాన్ లాల్, కృష్ణ, శోభన్ బాబు, బాలు నాయక్, బాబులాల్, శివ నాయక్, రైతులు నాగేశ్వరావు మంగిలాల్, రవి, రాంసింగ్, పర్షా, బిచ్చ, మంగ్యా, పతియ్య, బాన్సిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌లోనే సత్వర కేసుల పరిష్కారం కోసం రాజీమార్గం

*కారేపల్లి, మే 18,, ప్రభాతవార్త :*



వివిధ కేసులకు సంబంధించి సత్వర పరిష్కారం కావాలంటే లోక్ అదాలత్ లో రాజీమార్గం ద్వారా కేసులను మాఫీ చేయించుకునే అవకాశం నేషనల్ లోక్ అదాలత్ కల్పించిందని మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కారేపల్లి ఎస్సై రాజారాం తెలిపారు శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఆయన మాట్లాడుతూ జూన్ 8వ తారీఖున ఖమ్మం కోర్టులో లోక్ అదాలత్ ద్వారా ఏమైనా కేసులు ఉన్నట్లయితే (యాక్సిడెంట్, కొట్టుకున్న కేకసులు, చీటింగ్ కేసులు, చిట్ పన్డ్ కేసులు, భూతగాదాలు, వివాహ బంధానికి సంబంధించిన, చిన్న చిన్న దొంగతనం, అక్రమ రవాణా, ( ఇసుక, మట్టి, కట్టెలు, మద్యం ఇతరములు ) పేకాట, లాక్‌డౌన్ కేసులు, ట్రాఫిక్ రిలేటెడ్, కుటుంబ, గుట్కా ) ఈ లోక్ అదాలత్ లో రాజీ చేసుకుని, కేసులను పూర్తిగా కొట్టి వేసుకునే అవకాశం ఉందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాజీ కోరుకునే ఇరు వర్గాలు నేటి నుండి జూన్ 8 వరకు సంబంధిత పోలీసు స్టేషన్ కి హాజరైనట్లయితే వారిని కోర్టులో ప్రవేశపెట్టి, ఆ కేసును పూర్తిగా క్లోజ్ చేయించబడుతుందని తెలిపారు.

## ప్రజల తరుపున నిరంతరం పోరాడే అభ్యర్థిని గెలిపించండి

*కారేపల్లి, మే 18, ప్రభాతవార్త :*

ప్రజల తరపున నిరంతరం పోరాడే వారిని గెలిపించాలని సింగరేణి మండల కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతి రావు, మల్లెల నాగేశ్వరరావు కోరారు. శనివారం సింగరేణి మండల కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడుతూ తెలంగాన ప్రజాస్వామ్యం తరఫున పోరాడిన వ్యక్తి నేడు కాంగ్రెస్ పట్టబద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో నిలిచారన్నారు. ఈ నెల 27వ తేదీన జరగబోయే ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటు తీన్మార్



మల్లన్నకు వేసి ప్రజల పక్షాన మాట్లాడే గొంతుకను శాసనమండలిలో నిలపాలన్నారు. ప్రజల కోసం ఆలోచించే ప్రభుత్వం కాంగ్రెస్ మాత్రమేనని శాసన మండల సైతం కాంగ్రెస్ గొంతుక ఉంటేనే ప్రజలకు న్యాయం చేకూరుతుందని అన్నారు. పట్టబద్రులందరూ ఆలోచించాలని మోసపూరిత మాటలతో మోసపోవద్దన్నారు..

# తోటకూర సైదయ్య చేసిన పోరాటాలు చిరస్మరణీయం

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

బడుగు, బలహీన వర్గాల కోసం తోటకూర సైదయ్య చేసిన పోరాటాలు చిరస్మరణీయం అని సీపీఐ(ఎం) భద్రాచలం నియోజకవర్గ కన్వీనర్ మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం అశోక్‌నగర్ కొత్త కాలనీ సీపీయం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన తోటకూర సౌదయ్య 21వ వర్ధంతి సభ నిర్వహించారు. ప్రజా కళాకారుడిగా భద్రాచలం గద్దర్‌గా పేరొందిన తోటకూర సైదయ్య తన కళారూపాయలతో ప్రజలను చైతన్య పరచడమే కాక ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విదానాలను ఎండగట్టారని గుర్తు చేశారు. ఈ వర్ధంతి సభలో




పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్‌బాబు, ఎర్రంశెట్టి వెంకటరామారావు, పారెల్లి సంతోష్‌కుమార్, పట్టణ కమిటీ సభ్యులు డీ.సీతాలక్ష్మి, సండ్ర భూపేంద్ర, సైదన్న కుమారుడు తోటకూర సందీప్, కుటుంబసభ్యులు జెట్టి శ్రీనివాసరావు, శాఖ కార్యదర్శి చెన్నూరు వెంకటరమణ, ప్రజా కళాకారులు అశోక్, సుధాకర్, పార్టీ సభ్యులు చాట్ల శ్రీనివాసరావు, రాజేంద్ర, హైమావతి, తదితరులు పాల్గొన్నారు.

# పొంచి ఉన్న ప్రమాదం..



**- విద్యుత్ పునరుద్ధరణకై చర్యలు చేపట్టాలి- రైతుల వేడ్కోలు**

*కల్లూరు, మే 18, ప్రభాతవార్త*

మండల పరిధిలోని పెద్దకోరుకొండి గ్రామం నుండి బస్వాపురం వెళ్ళే బిటి రోడ్డు నందు ఉన్న ట్రాన్స్ ఫార్మర్ ప్రమాదకరంగా మారింది. భూమికి సమాంతరంగా ఉన్నటువంటి ట్రాన్స్ ఫార్మర్ చిన్న పిల్లలకు సైతం అందే విధంగా ఉండటంతో ప్రజలు, ఆ మార్గం ద్వారా వెళ్ళే వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. రోడ్డుకి ఆనుకొని యున్న ట్రాన్స్ ఫార్మర్ చూసి అక్కడకు వచ్చేసరికి బిక్కుబిక్కుమంటూ అరచేతులతో ప్రాణాలు పెట్టుకుని ప్రయాణిస్తున్నారని ప్రజలు తెలిపారు. కొన్ని నెలలుగా ఈ రోడ్డు పోస్తున్న తరుణంలో ప్రజలు ఎంతో భయభ్రాంతులకు గురి అయ్యారు. అయినా ఏ అధికారి కన్నెత్తి చూడలేదు. ఇటు రోడ్డుకు సంబంధించిన కాంట్రాక్టర్ గాని, విద్యుత్ శాఖ అధికారులు కాని, రోడ్లు, భవనాల అధికారులు కాని ఎవరు ఈ విషయంపై పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారని గ్రామస్తులు ఆరోపించారు. ఇంత ప్రమాదం పొంచి ఉన్న అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహించారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పుడు తొలకరి వర్షాలు ప్రారంభం అవుతున్న తరుణంలో రైతులు వ్యవసాయ పనులు చేసుకొనుటకు ముందుకు వస్తున్నారు. ఇలాంటి తరుణంలో వరి నార్లు పోసుకొనుటకు విద్యుత్ మోటార్లు ఉపయోగం చాలా ఉన్నందున వాటిని ఉపయోగించుటకు విద్యుత్ సరఫరా లేకపోవడం వలన రైతులు ఇబ్బందులకు గురవుతున్న తరుణంలో వెంటనే ట్రాన్స్ ఫార్మర్ ఎత్తు మీద పెట్టి ఎలాంటి ప్రమాదం జరగుండా సప్లై ఇచ్చేలా చర్యలు చేపట్టాలని రైతులు ప్రాధేయపడుతున్నారు. ఇప్పటివరకు ట్రాన్స్ ఫార్మర్ విద్యుత్ పునరుద్ధరణ విషయంలో ఉన్న సమస్య అధికార యంత్రాంగం దృష్టి సారించకపోవడం వలన రైతులకు ఇబ్బందికరంగా మారే పరిస్థితులున్నాయి. ఇప్పటికైనా నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై దృష్టి సారించి ఉన్నతాధికారులు తగు చర్యలు చేపట్టి రైతుల యొక్క వ్యవసాయానికి సంబంధించి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టి విద్యుత్ పునరుద్ధరణ చేపట్టాలని రైతులు, గ్రామస్తులు కోరుతున్నారు. ఈ విషయమై పెద్దకోరుకొండి సబ్ స్టేషన్ ఏఈని వివరణ కోరగా ప్రతిపాదనలు సిద్ధం చేసి అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి సమస్య పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను తనిఖీ చేసిన జిల్లా అధికారి



*కల్లూరు, మే 18, ప్రభాతవార్త*

మండల కేంద్రమైన కల్లూరులోగల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను జిల్లా ప్రాంతీయ సామాజిక ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ బి. వెంకటేశ్వర్లు ఆసుపత్రిని శనివారం ఆకస్మిక తనిఖీ నిర్వహించి, పలు సలహాలు, సూచనలు, హెచ్చరికలు జారీచేశారు. సిబ్బంది హాజరు పట్టిక, మందులు, రికార్డులు, ఆసుపత్రిలో పారిశుద్ధ్యం, రోగులకు అందిస్తున్న వైద్యం, పరిసరాల పరిశుభ్రత, సిబ్బంది, నెలవారీ ప్రసూతి వివరాలు సిబ్బంది పనితీరు, రికార్డుల నిర్వహణపై ప్రతి రోజు ఎక్కువ వస్తున్న రోగుల సంఖ్య, రికార్డులను తనిఖీ నిర్వహించి సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. త్వరలో సిబ్బందిని వైద్యులను కల్లూరు ఆసుపత్రికి పంపిస్తామని తెలిపారు. వేసవిలో తీసుకుంటున్న జాగ్రత్తలను వైద్యులను, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న కమ్యూనిటీ వైద్యశాలను పరిశీలించారు. మరో ఆరు నెలల్లో పూర్తి చేసి అందించాలని గుత్తేదారుకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి లవన్‌కుమార్, స్టాఫ్ నర్స్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## రామాలయంలో నిత్యాన్నదానానికి విరాళం



*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నధాన పథకానికి సత్తుపల్లి మండలం రేజర్లకు చెందిన కొప్పుల రాఘవరెడ్డి, సత్యవతి దంపతులు రూ.1,01,116లను విరాళంగా అందజేశారు. శనివారం శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన వీరు ముందుగా ఈ విరాళాన్ని దేవస్థాన సూపరింటెండెంట్ లింగాల సాయిబాబాకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహింపజేశారు. అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ గావించారు.

### మరీదు కుటుంబంలో జరిగిన సంఘటన

# మర్చిపోకముందే గోపాలపేటలో మరో సంఘటన

**నాడు ఆస్తుల కోసం ముగ్గురు మృతి - నేడు అదే సంఘటన పునరావృతం - గోపాలపేట ప్రజలకు ఆస్తులపై ఎందుకింత పౌరుషం..**

*తల్లాడ, మే 18, ప్రభాతవార్త*

రెండున్నర దశాబ్దాల క్రితం ఆస్తి కోసమే ఇద్దరు భార్యలతో గోపాలపేటకు వలస వచ్చిన మరీదు రామకోటి అనే వ్యక్తి ఆస్తుల కోసం ఇద్దరు మనుమళ్ళు హత్యకు గురికాగా రామకోటి కూడా ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ప్రజలు మరువక ముందే తిరిగి అలాంటి సంఘటనే పునరావృతం కావడం, సంఘటనలో ముగ్గురు హత్యకు గురికావడంతో గోపాలపేట గ్రామం మరోసారి చర్చనీయాంశంగా మారింది. 1999వ సంవత్సరంలో నల్గొండ జిల్లా నుండి వలస వచ్చిన మరీదు రామకోటికి ఇద్దరు భార్యలున్నారు. గౌడ కులానికి చెందిన రామకోటి వ్యవసాయంతో పాటు కల్లు గీత కార్మికుడిగా కూడా ఉన్నారు. ఇతనికి ఇద్దరు భార్యలు కాగా,





అతని పెద్ద భార్యకు ముగ్గురు పిల్లలు, చిన్న భార్యకు ఐదుగురు సంతానం. అయితే వీరి కుటుంబంలో ఆస్తి కోసం బేధాభిప్రాయాలు రావడంతో పాటు చిన్న చిన్న ఘర్షణలు కూడా జరిగేవి. 1999లో పెద్ద భార్య పెద్ద కుమారుడి పిల్లలపై తాత రామకోటి, రెండవ భార్య కుమారులు దాడి చేయడంతో ఓ కుమారుడు అక్కడికక్కడే మృతిచెందగా మరో కుమారుడు ఇటీవలే కోమాలోనికి బయటకు వచ్చి మంచానికే పరిమితమయ్యారు. దీంతో రామకోటిపై ఆనాడు పోలీసులు కఠినంగా వ్యవహరించడంతో పాటు చిన్నారులపై హత్య చేయడానికి గ్రామస్థులు తీవ్రంగా పరిగణించడం, ఎక్కడైనా నలుగురు చర్చించినా రామకోటి వ్యవహార శైలిపైనే మాట్లాడటం స్టేషన్ వద్ద రామకోటిపై జనం ఉమ్మివేయడం లాంటి సంఘటనలతో, జీవితంపై విరక్తి చెంది రామకోటి పురుగు మందు త్రాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కూడా అప్పట్లో సంచలనం రేకెత్తించింది. రామకోటి మరణానంతరం ఏడాది పూర్తి కాకుండానే రెండో భార్య పెద్ద కుమారుడిపై మొదటి భార్య కుమారులు దాడి చేసి, హత్య చేశారు. నల్గొండ జిల్లా నుండి వలస వచ్చిన రామకోటి చిన్న భార్య పిల్లలు, ఘర్షణలతో తమను తాము రక్షించుకోవడం కోసం పొలంలో వరి కుప్పల వద్ద కాపాలాగా ఉండగా పథకం ప్రకారమే రామకోటి ఈ దారుణానికి ఒడిగట్టడంతో అప్పట్లో పోలీసులు కూడా కేసును తీవ్రంగా పరిగణించారు. అప్పటి ఎస్పై ఎన్. వెంకటేష్ ఛాలెంజ్‌గా తీసుకుని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా నిందితులపై కఠినమైన శిక్షలు విధించి కోర్టులో నిందితులకు శిక్ష పడేలా చేయడంలో పోలీసులకు గుర్తింపు వచ్చింది. ఇటీవలనే ప్రభుత్వం నిందితులకు క్షమాభిక్ష విధించడంతో అప్పటి నిందితుడు ఇంటికి చేరుకున్నారు. దీంతో తిరిగి




ఇలాంటి సంఘటనే గ్రామంలో పునరావృతం కావడంతో భవిష్యత్తులో ఆర్థిక వ్యవహారాలకు సంబంధించి ఏ దరఖాస్తు వచ్చినా పోలీసులు కఠినంగా వ్యవహరిస్తే భవిష్యత్తులో ఇలాంటి దుష్పరిణామాలు రావని ప్రజలు కోరుకుంటున్నారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించాలి



**-జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో జడ్పీటీసీ శ్రీలత**

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*

జిల్లా పరిషత్ కార్యాలయం నందు జిల్లా జడ్పీచైర్‌పర్సన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు అధ్యక్షతన జరిగిన జిల్లా జడ్పీసర్వసభ్య సమావేశంలో బూర్గంపహాడ్ జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. బూర్గంపహాడ్ మండలంలోని పలు గ్రామాలలో ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుని వెళ్ళారు. సమస్యల పరిష్కారానికి అధికారులు సత్వర చర్యలు తీసుకుని పరిష్కరించాలని ఆమె అధికారులను కోరారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలలో ఎప్పటిక ప్పుడు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆమె అన్నారు. దోమల నివారణకు ముందుగానే ఆయా ప్రాంతాలను గురించి దోమలు పెరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. దోమల అధికంగా ఉండే ప్రాంతాలలో శిబిరాలు పెట్టడం, ఫాగింగ్ చేయడం, మలేరియా బాల్స్ స్ప్రే చేయడం వంటి చర్యలు తీసుకోవాలన్నారు. పల్లెల్లో ప్రతి గ్రామాల్లో పారిశుద్ధ్యం ఉండేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, పలు శాఖల ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు....దళారీల పట్ల తస్మాత్ జాగ్రత్త



*కామేపల్లి, మే 18 ప్రభాతవార్త:*

రైతులు లైసెన్స్ కల్గిన డీలర్ల వద్దనే విత్తనాలను కొనుగోలు చేయాలని ఖమ్మం సహాయ వ్యవసాయ సంచాలకులు ఏ.శ్రీనివాస్ రావు,మండల వ్యవసాయ అధికారి బి.తారాదేవి కోరారు.విత్తనాల ఎంపిక, కొనుగోలు విషయంలో తగిన జాగ్రత్తలను పాటించాలని అన్నారు.కామేపల్లి మండలంలో శనివారం వారు క్షేత్రస్థాయిలో పర్యటించారు.రైతులు నకిలీ విత్తనాలు, దళారీల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు.నాణ్యమైన విత్తనాలతో ఆశించిన స్థాయిలో రైతులకు దిగుబడులు వస్తాయన్నారు.విత్తనాలు కొనుగోలకు సంబంధించి డీలర్ల వద్ద బిల్లు రసీదు తీసుకొని పంట కాలం పూర్తయ్యే దాక ఉంచుకోవాలని అన్నారు.మట్టి నమూనాలు ఏ విధంగా సేకరించాలి, మట్టి పరీక్ష ఫలితాల విశ్లేషణ ను రైతులకు వివరించారు.వేసవి లోతు దుక్కులు చేసుకోవడం వల్ల భూమి లోపలి పొరల్లో ఉన్న కలుపు, పురుగుల అవశేషాలు నశింపజేయవచ్చని అన్నారు.వరి పంట అవశేషాలు తగులబెట్టడం ద్వారా జరిగే అనర్థాలపై రైతులకు అవగాహన కల్పించారు.అనంతరం విత్తనాలు,ఎరువులు,పురుగు మందుల షాపులను తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు బి.జగదీశ్వర్, జి.ఉష, రైతులు అంబటి శ్రీనివాస్ రెడ్డి ,గట్టికొప్పుల నారాయణరెడ్డి, ఎన్.పెద్ద సైదులు, ఎన్.మల్లయ్య సంజీవరెడ్డి, కాట్రాల రాంబాబు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీల ఎన్నికలకు కసరత్తు

### అనతి కాలంలోనే విడుదల కానున్న నోటిఫికేషన్




*కామేపల్లి, మే 18 ప్రభాతవార్త:*

గ్రామ పంచాయతీల ఎన్నికల నోటిఫికేషన్ త్వరలో విడుదలయ్యే అవకాశముంది.లోక్ సభ ఎన్నికలు పూర్తికాగా ఈనెల 27న ఎమ్మెల్సీ ఉప ఎన్నిక జరగనుంది.వాటి ఫలితాలు వెల్లడి కాగానే జూన్ మొదటి వారంలో పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందనే ప్రచారం కూడా జరుగుతోంది.ఏజెన్సీ ప్రాంతమైనకామేపల్లి మండలంలో 24 గ్రామ పంచాయతీల తో పాటు ఖమ్మం జిల్లాలో 589 పంచాయతీలు, 5,398 వార్డులు ఉన్నాయి.గ్రామపంచాయతీల పాలకవర్గం గడువు జనవరిలో ముగియడంతో ప్రత్యేకాధికారుల ఆధ్వర్యంలో పాలన కొనసాగుతోంది.

## ప్రజా సమస్యల పోరాటమే తీన్మార్ మల్లన్న ప్రధాన ఎజెండా

### మొదటి ప్రాధాన్యత ఓటును మల్లన్నకు వేయండి

*కామేపల్లి, మే 18 ప్రభాతవార్త:*



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కామేపల్లి మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి శనివారం కోరారు.ప్రజా సమస్యలపై పోరాటమే తన ఎజెండాగా ముందుకు సాగుతున్న తీన్మార్ మల్లన్న ధైర్య సాహసాలు ప్రజాస్వామ్య మనుగడకు అవసరమని అన్నారు.నిత్యం ప్రజల సమస్యలపై పోరాడే వ్యక్తిని గెలిపించాలని అన్నారు.పేద,బలహీన వర్గాల ఆశాజ్యోతి నిరంతరం పేద ప్రజల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి మల్లన్న అన్నారు.ఎన్ని అడ్డంకులు అవాంతరాలు ఎదురైనా నేనున్నానంటూ ప్రజల పక్షాన నిలబడి పోరాడిన వ్యక్తి తీన్మార్ మల్లన్నని స్పష్టం చేశారు.గత ప్రభుత్వంలో జరిగిన అరాచకాలను ఎప్పటికప్పుడు ప్రజల ముందు ఉంచి నిజమైన జర్నలిస్టుగా ప్రజలకు వివరించిన తీన్మార్ మల్లన్న ను కాంగ్రెస్ పార్టీ గుర్తించి పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నియమించటం చాలా సంతోషకరమైన విషయం అన్నారు.ఈ నెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సైనికుల వల్లే పని చేస్తూ తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఎమ్మెల్సీ ఓట్లు వేసే విధంగా కృషి చేయాలని కోరారు.

## హైవే నిర్మాణ పనులను అడ్డుకున్న రైతులు చెప్పేది ఒకటి చేసేది మరొకటి అని హైవే అధికారులపై రైతుల ఆగ్రహం



*ముదిగొండ, మే 18, ప్రభాతవార్త :*

మమ్మల్ని హైవే అధికారులు నమ్మించి మోసం చేస్తున్నారు మా పొలాలకు పోవటానికి అండర్ పాస్ ఇస్తామని చెప్పి ఇప్పుడు ఇవ్వకుండా రోడ్డును పోయటంపై ముదిగొండ మరియు సువర్ణపురం రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, వివరాల్లోకి వెళితే ముదిగొండ, సువర్ణపురం గ్రమాల మధ్య నుండి హైవే నిర్మాణ పనులు చరవేగంగా జరుగుతున్నాయి, ముదిగొండ రైతులు పొలాలకు వెళ్లేందుకు మినీ అండర్ పాస్ ఇవ్వాలని హైవే అధికారులకు గతంలో కోరగా ఇస్తామని మాట ఇచ్చారు కానీ ఇప్పుడు అందరు పాస్ ఇవ్వకుండా హైవే పక్కన ఉన్నటువంటి ఊర చెరువు తూమును మూసివేసి రోడ్డు నిర్మాణం చేపడుతున్నారు ఊరు చెరువు తూము మూసివేసి రోడ్డు నిర్మాణం చేపడుతున్నారు ఊర చెరువు తూము మూసి వేయడం వలన గ్రామంతో పాటు చెరువు కట్ట వచ్చే వరదలకు దెబ్బతినే ప్రమాదం ఉందని వాపోతున్నారు, ఇప్పటికైనా హైవే అధికారులు స్పందించి రైతులకు ఉపయోగపడే విధంగా మినీ అండర్ పాస్ ను ఊర చెరువు తూమును ఏర్పాటు చేయాలని రైతులకు కోరుతున్నారు.

## గ్రూప్ ఇన్సూరెన్స్ పాలసీ న్యాయవాదులందరికీ వర్తింపజేయాలి



*కొత్తగూడెం లీగల్, మే 18 - ప్రభాతవార్త:*

మే నెలతో కాలపరిమితి తీరబోతున్న అడ్వకేట్స్ గ్రూప్ ఇన్సూరెన్స్ పాలసీని 2019 సంవత్సరం తర్వాత వృత్తిలోకి వచ్చిన యువ న్యాయవాదులకు కూడా వర్తింపజేసి హెల్త్ కార్డులు జారీ చేయాలని ఆలిండియా లాయర్స్ యూనియన్ (ఐలూ) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఐలూ ప్రతినిధి బృందం శుక్రవారం న్యాయశాఖ కార్యదర్శి తిరుపతిని రాష్ట్ర సచివాలయంలోని ఆయన ఛాంబర్లో కలుసుకొని వినతి పత్రం అందించారు. 2024-25 సంవత్సరానికి కొత్త గ్రూప్ ఇన్సూరెన్స్ పాలసీకి న్యాయవాదుల జాబితాను సరిచేయాలని, చనిపోయిన న్యాయవాదుల పేర్లు తొలగించాలని, ప్రస్తుత జాబితాలో లేని యువ న్యాయవాదుల పేర్లు చేర్చాలని వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో విద్యాసాగర్, కొల్లి సత్యనారాయణ, వేణుగోపాల్, శైలజ, ఏడునూతల శ్రీనివాసరావు, మీసాల వెంకటేశ్వర్లు, రమేష్‌కుమార్ మక్కడ్, కిషన్ రావు, శంకరయ్య, మంజులత పాల్గొన్నారు.

## వర్షం రాకతో చల్లబడిన వాతావరణం

### ఉధృతంగా ప్రవహిస్తున్న బుగ్గ వాగు

*కామేపల్లి, మే 18 ప్రభాతవార్త:*



కామేపల్లి మండలంలో ఇటీవల కురుస్తున్న వర్షాలకు వాతావరణం చల్లబడంతో ప్రజలు వేసవి తాపం నుంచి ఉపశమనం పొందారు. పింజరమడుగు, పొన్నెకల్లు రెవిన్యూ గ్రామాలకు ఆనుకుని ఉన్న బుగ్గవాగు ఉధృతంగా ప్రవహిస్తోంది.భారీగా కురిసిన వర్షాలకు బుగ్గవాగు ఉధృతంగా ప్రవహిస్తుంది.బుగ్గవాగు ఉధృతితో రైతులు ఆనందంను వ్యక్తం చేస్తున్నారు.పశువులకు సైతం వేసవిలో తాగునీరు లభిస్తుందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## ఘనంగా శ్రీవాసవిమాత జన్మదినోత్సవం వేడుకలు



*నేలకొండపల్లి, మే 18 ప్రభాతవార్త:*

ఆర్యవైశ్యుల కులదేవత అయిన శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి (శ్రీవాసవిమాత) అమ్మవారి జన్మదినోత్సవంను పురస్కరించుకుని శనివారం నేలకొండపల్లి లోని సత్యసాయిబాబా మందిరం నందు వాసవి క్లబ్స్ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. దాదాపు 100 మంది ఆర్యవైశ్య మహిళలు గోపూజలు, శ్రీవాసవిమాతకు అభిషేకంలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి వాసవి క్లబ్స్



ఇంటర్నేషనల్ వైస్‌ప్రసిడెంట్ రేగూరి హనుమంతరావు ఆధ్వర్యంలో పురోహితులు పంతంగి యశస్కర్‌శాస్త్రి, మల్లెపల్లి రమేష్‌లకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అలాగే, గెల్లా సువర్ణ,కృష్ణారావు దంపతులకు ఆర్యవైశ్య మహిళలు మామిడి పళ్ళను ఫలదానంగా అందచేసారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందచేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల వాసవి క్లబ్స్ ఆఫీసర్స్ దోసపాటి కల్పనచంద్రశేఖర్, గెల్లా కృష్ణారావు, కొత్తా కరుణ, కొత్తా రాణి, దోసపాటి నాగేశ్వరరావు, మాటూరి శేషగిరిరావు, అత్తులూరి నాగలక్ష్మి, వల్లభు పరిమళసుధాకర్, సందీప్, అత్తులూరి సుబ్బయ్య, రాయపూడి శ్రీనివాసరావు, ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు.

## మండలంలో పట్టభద్రుల ఓటర్‌లు 3081 మంది

*నేలకొండపల్లి, మే 18 ప్రభాతవార్త:*



ఈ నెల 27వ తేదీన జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు స ంభందించి ఎన్నికల ఏర్పాట్లను పూర్తి చేస్తున్నట్లు నేలకొండపల్లి ఎంపిడివో ఎం.యర్రయ్య వెల్లడించారు. శనివారం నేలకొండపల్లి లోని మండల పరిషత్ కార్యాలయం నందు విలేకరులతో యర్రయ్య మాట్లాడుతూ నేలకొండపల్లి మండలం నందు 3081 మంది పట్టభద్రులైన ఓటర్‌లు ఉన్నారని, వీరు ఓటు వేసేందుకు నేలకొండపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు నాలుగు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. ప్రతి గ్రామ పంచాయతీలో ఉన్న పట్టభద్రులైన ఓటర్‌లు అందరికి బిఎల్‌వోలు ఓటర్‌ల స్లిప్పులను పంపిణీ చేస్తున్నారని ఆయన చెప్పారు. ఓటర్‌లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

# జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి



- జిల్లా న్యాయ సేవాధికారసంస్థ కార్యదర్శి పాటిల్ వసంత్



**కొత్తగూడెం లీగల్, మే 18 – ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టులో జూన్ 8వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసుల పరిష్కారం కోసం కృషి చేయాలని జిల్లా న్యాయ సేవాధికారసంస్థ కార్యదర్శి పాటిల్ వసంత్ అన్నారు. శనివారం జిల్లా కోర్టు కాన్ఫరెన్స్ హాల్‌లో పోలీసు అధికారులు, ఇన్సూరెన్స్ కంపెనీల న్యాయవాదులతో జరిగిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ... ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు తమ కేసులను వీలైనంత త్వరగా పరిష్కరించుకోవాలని అన్నారు. మోటార్ వాహన ప్రమాద బాధితుతుల కేసులలో కక్షిదారులకు న్యాయం జరగాలని సూచించారు. లోక్ అదాలత్‌లో రాజీపడటం వల్ల కక్షిదారులకు సమయం, డబ్బు వృధా కాజాలదని అన్నారు. ఇన్సూరెన్స్ కంపెనీ వారీగా పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవాలని సూచించారు. అదే విధంగా పోలీసు స్టేషన్ వారీగా పెండింగ్‌లో ఉన్న క్రిమినల్ కాంపౌండ్ కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్, ఇ పెట్టి చలాన్ కేసులను సత్వరమే పరిష్కరించుకోవాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, మనోవర్తి, మోటార్ వాహన ప్రమాద కేసులు, బ్యాంకు కేసులను పరిష్కరించుకునేందుకు కక్షిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రామారావు, మూడో అదనపు జూనియర్ సివిల్ జడ్జి శివ నాయక్, కొత్తగూడెం బార్ అధ్యక్షుడు లకినేని సత్యనారాయణ, కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్, పీపీలు పోసాని రాధాకృష్ణమూర్తి, నాగిరెడ్డి, ఎక్సైజ్ అధికారులు, స్టేషన్ హౌస్ ఆఫీసర్లు, ఇన్సూరెన్స్ కంపెనీలకు సంబంధించిన సీనియర్ న్యాయవాదులు కొత్తపల్లి రామారావు, బండారుపల్లి గంగాధర్, అంబటి రమేష్, ఏవో మోహన్‌దాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నిక నిర్వహణకు సన్నద్ధమవ్వాలి



కలెక్టర్ ప్రియాంక అలా

**కొత్తగూడెం కలెక్టరేట్, మే18 – ప్రభాతవార్త:** శాసనమండలి (ఎమ్మెల్సీ) పట్టభద్రుల ఉపఎన్నిక నిర్వహణకు జిల్లా యంత్రాంగం సన్నద్ధమవ్వాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో ఏఆర్‌వోలు, నోడల్ అధికారులు, తహసిల్దార్‌లు, పోలింగ్ అధికారుల నియామకాలు, ఏర్పాట్లపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు ఈ నెల 27న ఎమ్మెల్సీ ఉపఎన్నిక, జూన్ 5న లెక్కింపు ఉంటుందన్నారు. ఈ ఎన్నిక నిర్వహణకు జిల్లాలో 55పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని అవసరమైన మేరకు 76మంది పీవోలు, 76 ఏపీవోలు, 160 ఓపీవోలు, సెక్టార్ అధికారుల నియామకాలను పూర్తిచేయాలన్నారు. నిర్వహణకు అనుగుణంగా ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో ఎన్నికల నిర్వహణ ఉంటుందని గుర్తుచేశారు. జిల్లాలో 40,106మంది పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకోగా వీరిలో 22,590 పురుషులు, 17,516 మహిళా ఓటర్లు ఉన్నారన్నారు. 5 ఫ్లైయింగ్ స్క్వాడ్స్, 5 ఎంసీసీ బృందాలను నియమించి, పర్యవేక్షణను చేపట్టాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని ఆర్డీవోలు, తహసిల్దార్లు సందర్శించి, సదుపా యాలను పరిశీలించాలన్నారు. పోలీస్ భద్రత నడుమ బ్యాలెట్ పత్రాలను తరలించాలన్నారు. తప్పనిసరిగా ఓటరు స్లిప్పులను అందజేయా లన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని ఎస్ఆర్ అండ్ బీజేఎన్ఆర్ కళాశాలలో, రిసెప్షన్ కేంద్రాన్ని నల్గొండలో ఏర్పాటు చేశారన్నారు. రూట్లలో తరలింపునకు అవసరమైన అన్నిచర్యలను ప్రణాళికయుక్తంగా చేపట్టాలన్నారు. బందోబస్తును పకడ్బందీగా నిర్వహించాలన్నారు.

**- పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి : కలెక్టర్**

ప్రజావాణిలో పెండింగ్ దరఖాస్తుల పరిష్కా రానికి అవస రమైన చర్యలు చేపట్టాలన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి దరఖాస్తుదారులకు కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలను జారీ చేయాలని సూచించారు. ధరణి పోర్టల్‌లో పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఆదర్శ పాఠశాలల పనులను పాఠశాలల పున:ప్రారంభానికి ముందే పూర్తిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ప్రత్యేక డిప్యూటి కలెక్టర్ కాశయ్య, ఆర్డీవోలు మధు, దామోదర్‌రావు, ఎన్నికల సూపరింటెండెంట్ దార ప్రసాద్, డిప్యూటి తహాసిల్దార్ రంగాప్రసాద్, నోడల్ అదికారులు, తహాసిల్దార్లు, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

# పురిటిగడ్డకు రూ.5 కోట్ల నిధులతో పనులు

**గంగారంలో వేగంగా జరుగుతున్న ప్రజాహిత కార్యక్రమాలు**

**జన్మభూమి రుణం తీర్చుకుంటున్న " మధుబాబు"**

**రాజకీయాలకు అతీయుతంగా అందిస్తున్న సేవలు**

**సత్తుపల్లి, ప్రభాతవార్త:** మనవ సేవే మాధవ సేవ అంటూ తన సంపాదించిన దానిలో కొంత జన్మనిచ్చిన పురిటిగడ్డకు కోట్లాది రూపాయలతో ప్రజాహిత కార్యక్రమాలు చేస్తూ ప్రజల్లో శభాష్ అనిపించుకుంటున్న విద్యావేత్త, యువ మండల కాంగ్రెస్ నాయకుడు దాసరి మధు మోహన్‌రెడ్డి (మధుబాబు). సత్తుపల్లి మండలం, గంగారం గ్రామానికి చెందిన మండల పరిషత్ ఉపాధ్యక్షుడు దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) రాజ్ కుమారి పుణ్యదంపతుల కుమారుడు దాసరి మధుమోహన్‌రెడ్డి జన్మనిచ్చిన పురిటిగడ్డలో రాజకీయాలు కుల మతాలకు అతీయుతంగా కోట్లాదిరూపాయల విలువైన ప్రజాహిత కార్యక్రమాలుచేస్తూ జన్మభూమి రుణం తీర్చుకుంటున్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాదు భాగ్య నగరంలో వ్యాపార రంగంలో కొనసాగుతూ తాను సంపాదించిన దానిలో కొంత జన్మ భూమికి ఖర్చు చేస్తూ గ్రామంలో అన్ని వర్గాల ప్రజలతో ఐఖ్యంగా ఉంటూ మధుబాబు ప్రజల మన్ననలను పొందుతున్నారు. కోట్లాదిరూపాయల సొంత నిధులతో పనులు చేస్తున్న మధు బాబును సత్తుపల్లి, అశ్వారావుపేట ఎమ్మెల్యేలు డా. మట్టా రాఘమయిదయానంద్, జారె ఆదినారాయణలు అభినందించడమే కాకుండా మా వంతు సహాయ, సహకారాలను ప్రభుత్వపరంగా అందిస్తామని మధు భాబుకు వారు హామీ ఇవ్వడం జరిగింది.

**కోట్లాది రూపాయలతో చేసే ప్రజాహిత కార్యక్రమాలు :**

మండలపరిషత్ ఉపాధ్యక్షులు దాసరి వెంకటరామిరెడ్డి, రాజ



ఎమ్మెల్యే రాఘమయితో మధు మోహన్‌రెడ్డి

కుమారి (పటేల్)ల తనయుడు, విద్యావేత్త, మండల కాంగ్రెస్ యువ నాయకుడు దాసరి మధుమోహన్‌రెడ్డి రాజకీయాలకు, కుల మతాలకు అతీయుతంగా గంగారం గ్రామంలో రూ. 5కోట్ల రూపాయలతో ప్రజాహిత కార్యక్రమాలు చేపడుతున్నారు. గత ఐదేళ్ల నుండి గ్రామంలో ప్రజలకు కావాల్సిన శాశ్వతమైన తన సొంత నిధులు ఖర్చు చేస్తూ అన్ని వర్గాల ప్రజలు, అభిమానుల మన్ననలు మధుబాబు పొందుతున్నారు. తాత దాసరి వీరారెడ్డి పేరుతో గ్రామంలో రూ. 8 లక్షలు ఖర్చు చేసి ఓటర్ల ప్లాంట్‌ను ఏర్పాటు చేసి గ్రామంలో మరియు చుట్టు పక్కల దాదాపు 10 గ్రామాలకు చెందిన ప్రజలకు శుభ, అశుభ కార్యక్రమాలు ఉచితంగా కూలింగ్ మరియు మినరల్ వాటర్ క్యాన్‌లను ట్యాంకర్‌ల ద్వారా సరఫరా చేసి ప్రజల దాహర్తిని తీరుస్తున్నారు.

అదే విధంగా గ్రామంలో రూ. 10 లక్షలు ఖర్చు చేసి ప్రధాన వీధుల్లో రూ. 300 సిమెంట్ కుర్చీలను ఏర్పాటు చేశారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రతి ఏడాది ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు నగదు ప్రోత్సాహ బహుమతులే కాకుండా ఉచితంగా నోట్ పుస్తకాలను ప్రతి ఏడాది అందిస్తున్నారు. కరోనా కష్టకాలంలో గ్రామంలో నిరుపేదలైన కుటుంబాల వారికి బియ్యం, నిత్యవసర సరుకులు అందించి పేదలను అదుకున్నారు. రూ. 20 లక్షలతో



గంగారంలో బస్ సెల్టర్


జలగం నగర్‌లో, తూర్పు బజార్‌లో మూడు బోర్లు మరియు విద్యుత్ మోటార్‌లను ఏర్పాటు చేసి ప్రజల దాహర్తిని తీరుస్తున్నారు.

**దేవాలయాలను సుందరంగా తీర్చి దిద్దుతున్న మధుబాబు :**

కుల,మతాలకు అతీయుతంగా మధుబాబు హిందూ, ముస్లీం, క్రిస్టియన్‌ల ఆలయాల్లో రూ. 30 లక్షలు ఖర్చు చేసి టైల్స్ అమర్చి సుందరంగా తీర్చి దిద్దుతున్నారు. కామక్షమ్మ దేవాలయం చుట్టూ ప్రహరీ, అధనపున గదుల నిర్మాణానికి రూ. 20 లక్షలు వెచ్చిస్తున్నారు. మేడిశెట్టివారిపాలెంలో రూ. 8 లక్షలతో ముత్యాలమ్మగుడి నిర్మాణం, రామానగరంలో రామాలయం, నాచారంలో అంకమ్మతల్లి గుడి నిర్మాణాలకు రూ. 12 లక్షలు వెచ్చిస్తున్నారు. బేతుపల్లి కట్ట మీద ఉన్నటువంటి మైసమ్మతల్లి చుట్టూ ప్రహరి, డ్రిల్, వంట షెడ్ ఏర్పాటు.ప్రకాష్‌నగర్‌లో రూ. 6 లక్షలతో వీర్ల వెంకమ్మ గుడి నిర్మాణం. మహాలక్ష్మి గుడి చుట్టూ ప్రహరీ, కాంక్రీటు రూ. 4 లక్షలతో, శ్రీ కృష్ణుడి గుడిచుట్టూ రూ. 3 లక్షలతో పందిరి, కనకదుర్గమ్మగుడి ముందు రూ. 20 లక్షలతో మండపం, ఆర్చి నిర్మాణం పనులు జరుగుతున్నాయి. చాకలి ఐలమ్మ భవనం రూ. 25 లక్షలతో నిర్మాణం. జలగం నగర్ -2 లో రూ. 50 లక్షల అంచనాతో చర్చి నిర్మాణం. ప్రతి ఏటా క్రిస్మస్‌కు అన్ని చర్చిలలో స్వీట్లు బాక్సులు పంపిణీ చేస్తుంటారు. ముస్లీంల కబరస్తాన్ చుట్టూ రూ. 4.50 లక్షలతో ప్రహరీ నిర్మాణం. ప్రతి ఏటా రంజాన్ పండుగకు ముస్లీంలకు ఇఫ్తార్ విందు ఇవ్వడం జరుగుతుంది. అదే విధంగా నిలువ నీడలేకుండా గుడిసెల్లో ఉంటున్న 25 యానాదుల కుటుంబాలకు ఒకే చోట రూ. 20 లక్షలతో ఇళ్ల నిర్మిస్తున్నారు. అదే విధంగా వీధుల్లో రూ. 15 లక్షలతో కొత్తగా 120విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేస్తున్నారు. ఇలా కోట్లాది రూపాయలు సొంత నిధులతో గ్రామాలను అభివృద్ధి చేస్తున్న మధు బాబును అన్ని వర్గాల ప్రజలే కాకుండా ఎమ్మెల్యేలు డాక్టర్ మట్టా రాఘమయి దయానంద్, జారె ఆదినారాయణలు అభినందిస్తున్నారు.




మినరల్ వాటర్ ప్లాంట్



చాకలి ఐలమ్మ భవనం